మన
# నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.manananationalistvoice.com epaper.manananationalistvoice.com



రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు
వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 88 | 22 ఆదివారం, ఫిబ్రవరి 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ట, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం








## కాంగ్రెస్‌లో కష్టపడితేనే
# పదవులు వరిస్తాయి



- అవకాశాలను అందిపుచ్చుకుని సాగాలి
- డిసిసి అధ్యక్ష పదవి ఎదిగేందుకు తొలిమెట్టు
- ఎవ్వరికైనా మెరిట్ లిస్ట్ ప్రకారమే అవకాశం
- భిన్నాభిప్రాయాలు పార్టీ కార్యకర్తల స్థయిర్యాన్ని దెబ్బతీస్తాయి
- డిసిసి అధ్యక్షుల శిక్షణ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి

2లో



## మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు!
### అంతర్జాతీయ పరిణామాలతో పైపైకి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 21నేషనలిస్ట్ వాయిస్**

దేశంలో బంగారం ధరలు మళ్లీ పెరుగుతున్నాయి. ఈ వారం మధ్యలో కాస్త తగ్గుముఖం పట్టిన పసిడి, శనివారం ఉదయం మరోసారి పెరిగింది. దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరల్లో స్వల్ప పెరుగుదల నమోదైంది. తెలుగు రాష్ట్రాల్లోని ముఖ్య నగరాలైన హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం (10 గ్రాములు) ధర రూ. 1,57,380 వద్ద స్థిరపడింది. మిగతా 2లో...

## ఢిల్లీ ఉగ్రకుట్రకు
# లష్కరే ప్లాన్

- ఆలయాలే లక్ష్యంగా దాడికి స్కెచ్
- నిఘా వర్గాల హెచ్చరికలు జారీ
- ఇతర నగరాల్లోనూ పేలుళ్లకు కుట్ర

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 21నేషనలిస్ట్ వాయిస్**

దేశ రాజధాని దిల్లీలో మరోసారి పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ లష్కరే తయిబా(ఎల్ఈటీ) కుట్ర పన్నింది. ఈ మేరకు నిఘా వర్గాలు హెచ్చరించాయి. దీంతో దిల్లీ పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. దిల్లీలోని ఎర్రకోట, చాందినీ చౌక్ ప్రాంతాల్లోని ప్రముఖ దేవాలయాలే లక్ష్యంగా ఎల్?ఈటీ దాడులకు కుట్ర పన్నినట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. మిగతా 2లో...

## అన్ని దేశాలపై
# 10 శాతం సుంకాలు



2లో

- సుంకాలు వెంటనే అమల్లోకి
- సుప్రీం తీర్పు తర్వాత ట్రంప్ ప్రకటన
- సుప్రీం తీర్పుపై ట్రంప్ తీవ్ర నిరాశ
- వాణిజ్య దిగ్బంధం విధిస్తానని హెచ్చరిక



2లో

# దేశం నుంచి చొరబాటుదార్లను తరిమేస్తాం

- ఓటరు జాబితాతో పాటు, దేశంలోనూ స్థానం లేకుండా చేస్తాం
- కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా హెచ్చరిక

## పత్తి కొనుగోళ్లు ఈ నెలాఖరు వరకు కొనసాగుతాయి

- రాష్ట్రప్రభుత్వ విన్నపాన్ని మన్నించిన సిసిఐ
- కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిలు వెంటనే స్పందించారు
- పత్తి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావువెల్లడి

**హైదరాబాద్,ఫిబ్రవరి21నేషనలిస్ట్ వాయిస్**



రాష్ట్రంలో ఫిబ్రవరి నెలాఖరు వరకు కొనసాగనున్న పత్తి కొనుగోళ్లు కొనసాగుతాయని, ఈ అవకాశాన్ని పత్తిరైతులు వినియోగించుకోవాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. తమ అభ్యర్థన మేరకు పత్తి కొనుగోళ్లను ఫిబ్రవరి నెలాఖరు వరకు సీసీఐ పొడిగించిందని మంత్రి తెలిపారు. మిగతా 2లో...

## ఢిల్లీ నుంచి మీరట్‌కు కేవలం 58 నిమిషాల్లోనే

- అందుబాటులోకి
- ఢిల్లీ-మీరట్ నమో భారత్ కారిడార్
- కారిడార్‌ను జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ



2లో

## గ్రామీణ ప్రాంతాల్లో గడచిన 12 ఏండ్లల్లో ఒక్క ఇల్లు కూడా లేదు

- కనీసం ఈ ఏడాదిలోనైనా 3 లక్షల ఇండ్లు మంజూరు చేయండి
- పేదల సొంతింటి కల నెరవేర్చడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సంకల్పం
- కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు మంత్రి పొంగులేటి విజ్ఞప్తి

**హైదరాబాద్,ఫిబ్రవరి21నేషనలిస్ట్ వాయిస్**



తెలంగాణ ప్రాంత ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా 2014-23 వరకు దాదాపు పది సంవత్సరాలలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో పేదల ఇండ్ల నిర్మాణం జరగలేదు. దీంతో ఇండ్ల నిర్మాణానికి ప్రజల నుంచి భారీ ఎత్తున డిమాండ్ ఉంది. మిగతా 2లో...

## అమెరికాతో ఒప్పందం రైతాంగానికి నష్టం



- దేశ రైతులతో పాటు తెలంగాణకూ ముప్పే
- మాజీమంత్రి హరీశ్ రావు విమర్శలు

2లో

# గ్రామీణ ప్రాంతాల్లో గడచిన 12 ఏండ్లల్లో ఒక్క ఇల్లు కూడా లేదు

మొదటిపేజీ తరువాయి

దీనిని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన ఇండ్లను మంజూరు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పేదల సంక్షేమాన్ని విస్మరించిన ఆనాటి ప్రభుత్వం పది సంవత్సరాలల్లో కేంద్రం నుండి ఒక ఇల్లు కూడా తీసుకోలేదు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు గ్రామీణ ప్రాంతాలకు ఇండ్లు మంజురు చేయాలని గడిచిన రెండు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వానికి పదేపదే విజ్ఞప్తి చేస్తూనే ఉన్నాం. కానీ కేంద్రం నుంచి సానుకూల స్పందన రావడం లేదు. కనీసం ఈ ఆర్థిక సంవత్సరంలోనైనా గ్రామీణ ప్రాంతాలకు 3 లక్షల ఇండ్లు మంజురు చేయాలని కేంద్రాన్ని కోరారు. కేంద్ర వ్యవసాయ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రాష్ట్ర పర్యటనకు వచ్చిన సందర్భంగా శనివారం హైదరాబాద్ లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆయనతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో గృహ నిర్మాణానికి సంబంధించి పలు అంశాలను ప్రస్తావించారు. ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో గృహ నిర్మాణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. పది సంవత్సరాలలో సంవత్సరానికి కనీసం పదివేల ఇండ్లను కూడా నిర్మించలేదు. పైగా కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక ఇల్లు కూడా తీసుకోలేదు. ఈ పరిస్థితుల నేపథ్యంలో రెండేళ్ల క్రితం రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన మా ప్రభుత్వం పేదల ఇండ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. వచ్చే మూడు సంవత్సరాలలో రాష్ట్రం లో అర్హులైన పేదలందరికీ ఇండ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే ఈ ఏడాది దాదాపు నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజురు చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం చేయూతనిస్తే ఈ కార్యక్రమం మరింత వేగవంతం అవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం గతంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ 1.0లో భాగస్వామ్యం కాలేదు. అయితే 2023 తరువాత మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం 2.0 లో రాష్ట్రం అధికారికంగా చేరింది. 2024 ఆగస్టులో కేంద్ర మంత్రివర్గం 2.0కు ఆమోదం తెలిపి, ఆవాస్-?2018 సర్వే నవీకరణ తర్వాత సాచురేషన్ పద్ధతిలో గృహాల మంజూరు చేయాలని నిర్ణయించినప్పటికీ, పాత డేటా ఆధారంగా 2024-25 మరియు 2025-26 సంవత్సరాలకు ఇతర రాష్ట్రాలకు 1.19 కోట్ల గృహాలను కేటాయించింది. తెలంగాణ రాష్ట్రం ఖఓఉజ 1.0 లో భాగస్వామ్యం కాకపోవడంతో 2018 పెండింగ్ డాటా లేదు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికీ విస్తృత సర్వే నిర్వహించి అర్హులైన లబ్దిదారుల డేటాబేస్‌ను సిద్ధం చేసుకుంది. అయినప్పటికీ, కేంద్ర మార్గదర్శకాల ప్రకారం ఆవాస్?2024 మొబైల్ యాప్ ద్వారా మరోసారి సర్వే నిర్వహించి మొత్తం 11.57 లక్షల అర్హులైన గ్రామీణ కుటుంబాలను గుర్తించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో గత 12 ఏళ్లలో ఏర్పడిన పెండింగ్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలోని పరిస్థితులను అర్థం చేసుకొని ఈ ఆర్థిక సంవత్సరములో 3 లక్షలు, వచ్చే ఏడాది మరో రెండు లక్షల ఇండ్లను మజూరు చేయాలని' మంత్రి పొంగులేటి కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కి విజ్ఞప్తి చేశారు. పేద కుటుంబాలకు సురక్షితమైన, గౌరవప్రదమైన నివాసాన్ని కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, పేదలకు సొంతింటి కల నెరవేర్చడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సంకల్పమని, ఈ లక్ష్య సాధనలో కేంద్రం సానుకూలంగా స్పందిస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

మొదటిపేజీ తరువాయి

# పత్తి కొనుగోళ్లు ఈ నెలాఖరు వరకు కొనసాగుతాయి

రాష్ట్రంలో పత్తి కొనుగోళ్ల గడువును పొడిగించాలని ఇప్పటికే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లను కోరినట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. పొడిగించిన గడువును వినియోగించుకొని పత్తిని అమ్ముకోవాలని పత్తి రైతులను మంత్రి తుమ్మల కోరారు.రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు, రాష్ట్రంలోని పత్తి రైతులకు ఇబ్బంది కలగకుండా, ఫిబ్రవరి నెలాఖరు వరకు పత్తి కొనుగోళ్లను కొనసాగించాలని సీసీఐ అంగీకరించినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలియజేశారు. రైతుల ప్రయోజనాలను ప్రాధాన్యంగా తీసుకొని కొనుగోళ్ల గడువును పొడిగించాలని కేంద్ర ప్రభుత్వం మరియు సీసీఐ దృష్టికి తీసుకెళ్లగా, వారు సానుకూలంగా స్పందించారని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఈ సీజన్‌లో పత్తి సాగు ఆలస్యంగా ప్రారంభమవడంతో దిగుబడులు కూడా ఆలస్యంగా మార్కెట్‌కు వస్తున్నాయి. ఈ వాస్తవ పరిస్థితిని కేంద్రానికి వివరిస్తూ కొనుగోళ్ల గడువును పొడిగించాలని మంత్రి గారు కోరారు. అలాగే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తో రాష్ట్ర పరిస్థితిని వివరించి, రైతులకు నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఈ సంవత్సరం 45.32 లక్షల ఎకరాలలో పత్తిని సాగు చేయగా, 28.29 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి ఉత్పత్తి అవుతుందని అంచనా వేయడం జరిగింది. ఇప్పటివరకు 8,80,053 మంది రైతుల నుంచి రూ.12,823 కోట్ల విలువైన 16.15 లక్షల మెట్రిక్ టన్నుల పత్తిని సీసీఐ కొనుగోలు చేసింది. అదేవిధంగా ఇప్పటివరకు మార్కెట్ ద్వారా 2.24 లక్షల మెట్రిక్ టన్నుల నాణ్యత ప్రమాణాలు లేని పత్తిని కోనుగోలు చేయడం జరిగింది. అయినప్పటికీ రాష్ట్రంలో ఇంకా 9.99 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి రైతుల వద్ద ఉందని మార్కెటింగ్ అధికారులు అంచనా వేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం కొత్తగా తీసుకొచ్చిన కపాస్ కిసాన్ పై మొదట రైతులు మరియు జిన్నర్ల నుండి వ్యతిరేకత వచ్చినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరిస్తూ, రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం తీసుకోచ్చిన యాప్ కి రాష్ట్ర ప్రభుత్వం సపోర్టు చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. దీంతో ఈ యాప్ ద్వారా రైతులు క్యూలలో నిలబడే అవకాశం లేకుండా, సమయపాలన పాటిస్తూ, రైతులకు దగ్గరలోని పత్తి కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించుకునే అవకాశం కలగడంతో పాటు, పత్తి కొనుగోళ్లను రెగ్యులేట్ చేస్తూ, పారదర్శకంగా కొనుగోళ్లను చేపట్టే వెసులుబాటు కలిగిందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో రైతులకు సమయానికి ఎరువుల పంపిణీకి తమ సర్కారు మొబైల్ యూరియా బుకింగ్ యాప్ ని తీసుకొచ్చిందన్నారు. తద్వారా యూరియా బ్లాక్ మార్కెటింగ్ అరికట్టడంతో పాటు అధిక నిల్వలను నియంత్రిస్తూ పారదర్శక పంపిణీ వ్యవస్థ అమల్లోకి వచ్చిందన్నారు. పంట పూర్తిగా మార్కెట్‌కు రాకముందే సీసీఐ వారు పత్తి కొనుగోళ్లు నిలిపివేస్తారనే సమాచారంతో రైతుల్లో ఆందోళన నెలకొందని, నాణ్యమైన పత్తిని ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తుందనే భయం రైతుల్లో ఉన్న నేపథ్యంలో, మరో 30 రోజులు కొనుగోలు కేంద్రాలను కొనసాగించాలని మంత్రి తుమ్మల సీసీఐను ప్రత్యేకంగా కోరారు. రాష్ట్రంలోని ప్రతి పత్తి రైతు తన పంటను పూర్తిగా విక్రయించే వరకు కొనుగోలు కేంద్రాలను తెరిచి ఉంచాలని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు సీసీఐ సీఎండీ శ్రీ లలిత్ కుమార్ గుప్తా మరియు కేంద్ర వ్యవసాయశాఖ సంయుక్త కార్యదర్శి సంజయ్ కుమార్‌లకు మంత్రి ఆదేశాలతో వ్యవసాయశాఖ సెక్రటరీ లేఖ రాశారు. ఫిబ్రవరి నెలాఖరు వరకు కొనుగోళ్ల గడువు పొడిగించడంతో రైతులకు ఉపశమనం లభించిందని మంత్రి తెలిపారు. పొడిగించిన గడువును సద్వినియోగం చేసుకొని రైతులు సమీపంలోని సీసీఐ కొనుగోలు కేంద్రాలకు పత్తిని తీసుకువచ్చి మద్దతు ధరకు విక్రయించుకోవాలని మంత్రి కోరారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.

మొదటిపేజీ తరువాయి

# కాంగ్రెస్‌లో కష్టపడితేనే పదవులు వరిస్తాయి

వికారాబాద్,ఫిబ్రవరి 21నేషనలిస్ట్ వాయిస్

భారతదేశ ఆత్మ గ్రామాల్లోనే ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. గాంధీ సిద్ధాంతాలను విశ్వసించే పార్టీ కాంగ్రెస్ అని ఆయన గుర్తుచేశారు. రిజర్వేషన్లను రద్దు చేయాలనే కుట్ర జరుగుతోందని విమర్శించారు.రెండు తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం వికారాబాద్ జిల్లా అనంతగిరిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఈ శిక్షణ డీసీసీ అధ్యక్షులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. వారి అవకాశాలను మెరుగు పరుచుకునేందుకు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పార్టీ విధానాలు, ప్రజల సమస్యలపై చర్చించేందుకు ఈ తరగతులు సహాయపడతాయని సీఎం అన్నారు. గాంధీజీపై లాఠీలు ఎత్తడానికి బ్రిటిషర్లు బయపడ్డారని, దేశభక్తులమని అనుకునే కొందరు తూటాలతో గాంధీని చంపారని విమర్శించారు. పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉంటాయని, గాంధీ ఆలోచనలపై కూడా భిన్నాభిప్రాయాలు చెప్పినవారు ఉన్నారని తెలిపారు. 'భిన్నాభిప్రాయాలు చెప్పిన వారిని తరిమేస్తే మనకే నష్టం.. అందరూ కలిసి పనిచేస్తే అనుకున్నది సాధించవచ్చు' అని రేవంత్ అన్నారు. పార్టీలో ఏ లిస్టులకు చోటు లేదు.. కేవలం మెరిట్ లిస్టు ప్రకారమే అవకాశాలు వస్తాయి. డీసీసీ పదవి ఎంతో విలువైనది.. వచ్చిన అవకాశం దుర్వినియోగం చేసుకోవద్దు. డీసీసీ నుంచి పీసీసీ కావొచ్చు. ఎమ్మెల్యే కావొచ్చు.. ఎంపీ కావొచ్చు.. సీఎం కావొచ్చని రేవంత్ రెడ్డి అన్నారు.రెండున్నర శాతం ఓట్ల నుంచి 40 శాతం వరకు కాంగ్రెస్ పార్టీని తీసుకొచ్చామన్నారు. డిజిటల్ మెంబర్‌షిప్‌పై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కాంగ్రెస్‌లో తొలి నుంచి భిన్నాభిప్రాయాలు వెలువరించే స్వేచ్ఛ ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భిన్నాభిప్రాయాలు చెప్పినంత మాత్రాన వారిని వేధించే సంస్కృతి పార్టీలో లేదన్నారు. మనలో మనం కొట్లాడుకుంటే పార్టీ కోసం కష్టపడే లక్షలాది కార్యకర్తలకు అన్యాయం చేసినవాళ్లమవుతామన్నారు. ఎన్నికలకు సమగ్ర సన్నద్ధత, ప్రజలతో అనుసంధానమే లక్ష్యంగా తెలంగాణ, ఏపీకి చెందిన డీసీసీ అధ్యక్షులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మోతీలాల్ నెహ్రూ దేశం కోసం రూ.వేల కోట్ల ఆస్తులను త్యాగం చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ దేశం కోసం ఎన్నో ఏళ్లు జైలులో ఉన్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించారు. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాదయాత్ర చేసి ప్రజల మధ్య రోజుల తరబడి ఉన్నారు. పార్టీలో అందరి పనితీరు మీద నిరంతరం పర్యవేక్షణ ఉంటుంది. మెరిట్ ఉన్నవారికి పార్టీలో కచ్చితంగా న్యాయం జరుగుతుందన్నారు. పార్టీ బాధ్యతలు తీసుకున్న వారిని వెతికి మరీ పదవులు ఇచ్చామని సీఎం చెప్పుకొచ్చారు. నాయకుల ప్రతీ కదలికను గమనిస్తూనే ఉంటామని.. మెరిట్ కోటా తప్ప కాంగ్రెస్‌లో ఏ కోటా లేదని స్పష్టం చేశారు. మెరిట్ కోటాలో పాస్ అయితేనే పదవులు వస్తాయని చెప్పారు. కాంగ్రెస్ అధ్యక్ష పదవి చాలా విలువైనదని.. ఈ పదవిని దుర్వినియోగం చేస్తే దేవుడు కూడా కాపాడలేడన్నారు. 'డీసీసీ అధ్యక్ష పదవి మీ ఉన్నతికి తొలిమెట్టు' అని పేర్కొన్నారు. అవినీతి ఆరోపణలతో కాంగ్రెస్ అగ్రనాయకులను అవమానపరచాలని బీజేపీ కుట్ర చేస్తోందని మండిపడ్డారు. రాహుల్ గాంధీకి ఉండడానికి సొంత ఇల్లు కూడా లేదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలపై సీఎం రేవంత్ రెడ్డి పొగడ్తల వర్షం కురిపించారు. రాజకీయ వారసత్వం నుంచి షర్మిల వచ్చినా ఆమె అవకాశాలను తీసుకోలేదన్నారు. ముళ్లబాటలో కూడా ఏపీలో కాంగ్రెస్ కోసం షర్మిల కష్టపడుతున్నారని తెలిపారు. ప్రజల దగ్గరికి వెళ్ళి రాజకీయాల్లో రాణించాలని షర్మిల చేస్తున్న కృషిని ఆదర్శంగా తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కాగా, డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమానికి తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల హాజరయ్యారు. అలాగే, రెండు రాష్ట్రాల నుంచి సుమారు 70 మంది డీసీసీ అధ్యక్షులు ఈ శిక్షణ తరగతుల్లో పాల్గొన్నారు

మొదటిపేజీ తరువాయి

# అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 21నేషనలిస్ట్ వాయిస్

ప్రపంచ దేశాలపై అమెరికా విధించిన సుంకాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత అధ్యక్షుడు ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సుంకాలు వెంటనే అమల్లోకి వస్తాయని ప్రకటించారు. ఈ సుంకాలు వెంటనే అమల్లోకి వచ్చేలా ఒక ఉత్తర్వుపై సంతకం చేశారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. అయితే ఈ సుంకాలు ఫిబ్రవరి 24 నుంచి అమల్లోకి వస్తాయని వైట్?హౌస్ వెల్లడించింది. ఇవి 150 రోజుల పాటు అమల్లో ఉంటాయని తెలిపింది.అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు విధించేందుకు ఓవల్ ఆఫీస్? నుంచి సంతకం చేయడం తనకు చాలా గౌరవంగా ఉందని ట్రూత్? పోస్ట్?లో పేర్కొన్నారు. ఇవి దాదాపు వెంటనే అమల్లోకి వస్తాయని తెలిపారు. ఈ విషయంపై అందిరికి ధన్యవాదాలు అని రాసుకొచ్చారు. చట్టపరమైన మరో అధికారాన్ని అమలు చేసే వరకు ఈ కొత్త సుంకం అమల్లో ఉంటుందని వైట్? హౌస్ అధికారి ఒకరు పేర్కొన్నారు. వాణిజ్య భాగస్వాములు అమెరికాతో కుదుర్చుకున్న ఒప్పందాలు ప్రకారం టారిఫ్?లు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. భారత్ 10 శాతం టారిఫ్ చెల్లించాలా? అలాగే ఇది గతంలో ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకానమీక్ పవర్ యాక్ట్(ఐఈఈపీఏ) కింద విధించిన టారిఫ్?లను భర్తీ చేస్తారా అని ప్రశ్నకు వైట్?హౌస్ అధికారి ఈ మేరకు స్పందించారు. ఈ 10 శాతం గ్లోబల్ టారిఫ్? అనేది అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేపట్టిన రక్షణాత్మక వాణిజ్య విధానంలో భాగమని పేర్కొన్నారు. చెల్లింపుల సమతుల్యత లోటును తగ్గించడం, అన్యాయ వాణిజ్య విధానాలను పరిష్కరించే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. మరోవైపు రష్యా నుంచి దిగుమతి చేసుకుంటున్న చమురు కొనుగోళ్లను భారత్ తన అభ్యర్థన మేరకు గణనీయంగా తగ్గించిందని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. భారత్?తో తనకు అద్భుతమైన సంబంధం ఉందని తెలిపారు. వైట్?హౌస్?లో అమెరికా సుప్రీంకోర్టు తను విధించిన టారిఫ్‌లను రద్దు చేస్తూ ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇక భారత్?తో ట్రేడ్? డీల్ కొనసాగుతుందని ట్రంప్ స్పష్టం చేశారు. పరస్పర టారిఫ్‌లను 18 శాతానికి తగ్గించిన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలు కొత్త చట్టపరమైన మార్గాల ద్వారా కొనసాగుతాయని సంకేతాలు ఇచ్చారు. ఇదిలా ఉండగా, సుంకాలతో భారత్?- పాక్? యుద్ధాన్ని పరిష్కరించినట్లు డొనాల్డ్ ట్రంప్ పునరుద్ఘాటించారు. 'నేను పరిష్కరించిన 8 యుద్ధాల్లో 5 యుద్ధాలను టారిఫ్‌ల ద్వారా ముగించాను. మీకు నచ్చినా, నచ్చకపోయినా నేను 8 యుద్ధాలను ముగించాను. అందులో భారత్-పాకిస్థాన్ వంటి అణు యుద్ధానికి దారితీసే పెద్ద వివాదాలు కూడా ఉన్నాయి.

మొదటిపేజీ తరువాయి

# దేశం నుంచి చొరబాటుదార్లను తరిమేస్తాం

గౌహతి,ఫిబ్రవరి21నేషనలిస్ట్ వాయిస్

నక్సలిజం నుంచి దేశం విముక్తి పొందుతున్నట్లే.. చొరబాటుదారులను ఏరివేయడం కూడా సాధ్యమేనని కేంద్ర మంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. అక్రమ వలసదారులను కేవలం ఓటర్ల జాబితా నుంచే కాకుండా.. దేశం నుంచే తొలగిస్తామన్నారు. రాబోయే ఐదేళ్లలో ఈ పనిని పూర్తి చేస్తామని చెప్పారు. అస్సాంలోని కామ్‌రూప్‌లో పోలీస్ 10వ బెటాలియన్ కొత్త క్యాంపస్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ఓ సభలో ఆయన ఈమేరకు ప్రసంగించారు. చొరబాటుదారుల ఆక్రమణల నుంచి విడిపించిన స్థలంలోనే ఈ కొత్త క్యాంపస్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు.చొరబాటుదారులను వారు ఆక్రమించిన స్థలాల నుంచి తరిమికొట్టినంత మాత్రాన సమస్య తీరిపోదు. వారు మరోచోట స్థిరపడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో వారిని మొత్తంగా దేశం నుంచే బయటకు పంపించాలి. అక్రమ వలసదారులను బహిష్కరిస్తామని గతంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చెప్పారు. కానీ.. కాంగ్రెస్ ఆ పని చేయబోదు. ఎందుకంటే వారే ఆ పార్టీకి ఓటు బ్యాంకు' అని అమిత్ షా ఆరోపించారు. చొరబాటుదారులను రక్షించాలనే హస్తం పార్టీ విధానాలు.. అస్సాంకు ముప్పుగా మారాయని విమర్శించారు. ఒకవేళ వారిపై చర్యలు తీసుకునే విషయానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంటే.. పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆ విషయాన్ని పొందుపర్చాలని సవాల్ విసిరారు.రానున్న ఐదేళ్లలో ఈశాన్య భారతంలో అస్సాం పారిశ్రామిక కేంద్రంగా మారుతుందని అమిత్ షా చెప్పారు. అనంతరం గువాహటిలో నిర్వహించిన సీఆర్పీఎఫ్ డే పరేడ్‌లో పాల్గొన్నారు. శౌర్యపరాక్రమాలు, దేశభక్తిలో అందరికీ ఆదర్శంగా సీఆర్పీఎఫ్ నిలుస్తోందని పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# ఢిల్లీ ఉగ్రకుట్రకు లష్కరే ప్లాన్

చాందీనీ చౌక్ ప్రాంతంలోని ఒక దేవాలయంపై ఐఈడీతో దాడి చేసేందుకు ఉగ్రవాదులు వ్యూహం పన్నుతున్నట్లు నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఫిబ్రవరి 6న పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లోని ఒక మసీదులో జరిగిన పేలుడుకు ప్రతీకారంగా, భారత్‌లోని ప్రముఖ ధార్మిక స్థలాలపై దాడులు చేయాలని లష్కరే ప్లాన్ చేస్తోందని నిఘా వర్గాలు చెబుతున్నాయి. కేవలం ఢిల్లీలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లోని ప్రముఖ దేవాలయాలు కూడా ఉగ్రవాదుల హిట్ లిస్టులో ఉన్నట్లు తెలుస్తోంది. గత ఏడాది నవంబర్ 10న ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడులో 12 మంది మరణించిన సంగతి తెలిసిందే. ఆ ఘటనపై దర్యాప్తు ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో మరోసారి ఎర్రకోట పరిసర ప్రాంతాలపై ముప్పు పొంచి ఉందని నిఘా వర్గాల నుంచి హెచ్చరికలు రావడం దేశ రాజధానిలో కలకలం రేపుతోంది.

మొదటిపేజీ తరువాయి

# మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు!

ఇక ఆభరణాల తయారీలో వాడే 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.1,44,260గా ఉంది. గుడ్‌రిటర్న్స్ వెబ్‌సైట్ కథనం ప్రకారం, శుక్రవారంతో పోలిస్తే 24 క్యారెట్ల బంగారంపై రూ.880, 22 క్యారెట్లపై రూ.800 మేర పెరిగింది. దేశంలోని ఇతర నగరాల్లోనూ ఇదే ధోరణి కనిపించింది. ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,57,520 ఉండగా, ముంబైలో రూ.1,57,370, చెన్నైలో రూ.1,57,300గా నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్లలో చోటుచేసుకుంటున్న పరిణామాలే బంగారం ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా విశ్లేషకులు చెబుతున్నారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ నిర్ణయాలు, డాలర్ విలువలో మార్పులు, ప్రపంచంలోని కొన్ని ప్రాంతాల్లో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా పెట్టుబడిదారులు బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడిగా భావిస్తున్నారు. ఈ కారణంగానే పసిడికి డిమాండ్ పెరిగి ధరలు పెరుగుతున్నాయని మార్కెట్ వర్గాలు వివరిస్తున్నాయి. ఈ ధరల పెరుగుదల సాధారణ వినియోగదారులపై, ముఖ్యంగా పెళ్లిళ్ల సీజన్‌లో బంగారం కొనుగోలు చేసే వారిపై ప్రభావం చూపనుంది.

మొదటిపేజీ తరువాయి

# ఢిల్లీ నుంచి మీరట్‌కు కేవలం 58 నిమిషాల్లోనే

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 21నేషనలిస్ట్ వాయిస్

ఢిల్లీ, పశ్చిమ ఉత్తరప్రదేశ్ మధ్య ప్రయాణాన్ని సులభతరం చేస్తూ కేంద్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం మీరట్‌లో పర్యటించి సుమారు రూ.12,930 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ పర్యటనలో భాగంగా 82 కిలోమీటర్ల పొడవైన ఢిల్లీ-ఘజియాబాద్-మీరట్ 'నమో భారత్' రీజనల్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్కారిడార్‌ను పూర్తిస్థాయిలో జాతికి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోదీ 'మీరట్ మెట్రో' సేవలను కూడా జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం శతాబ్ది నగర్ స్టేషన్ నుంచి మీరట్ సౌత్ స్టేషన్ వరకు మెట్రోలో ప్రయాణించారు. తాజా ప్రారంభోత్సవంతో ఢిల్లీలోని సారాయ్ కాలే ఖాన్ నుంచి మీరట్‌లోని మోదీపురం వరకు ప్రయాణ సమయం కేవలం 58 నిమిషాలకు తగ్గనుంది. ఇంతకుముందు ఈ ప్రయాణానికి దాదాపు మూడు గంటల సమయం పట్టేది. గంటకు 120 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే మీరట్ మెట్రో, దేశంలోనే అత్యంత వేగవంతమైన మెట్రో వ్యవస్థగా నిలవనుంది. మరో విశేషమేమిటంటే, ఒకే రైల్వే ట్రాక్‌పై రీజనల్ రైలు (నమో భారత్), లోకల్ మెట్రో (మీరట్ మెట్రో) నడవడం దేశంలో ఇదే తొలిసారి. ఈ కొత్త విధానం పట్టణ రవాణా వ్యవస్థలో ఒక మైలురాయిగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రద్దీ తగ్గడంతో పాటు పర్యావరణ హితమైన రవాణాకు మార్గం సుగమం అవుతుందని ప్రభుత్వం తెలిపింది.

మొదటిపేజీ తరువాయి

# అమెరికాతో ఒప్పందం రైతాంగానికి నష్టం

హైదరాబాద్,ఫిబ్రవరి21నేషనలిస్ట్ వాయిస్

కేంద్ర ప్రభుత్వం అమెరికాతో ఇటీవల చేసుకున్న ఒప్పందాల వల్ల తెలంగాణ రైతులతో పాటూ దేశంలోని రైతులు తీవ్ర నష్టానికి గురయ్యే ప్రమాదం ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. అమెరికాలో సాగవుతున్న జొన్న, మొక్కజొన్న, సోయాబీన్, పత్తి వంటి పంటలను భారతదేశంలోకి ఎలాంటి టాక్స్ లేకుండా అనుమతించడం వల్ల మన దేశంలో వివిధ రాష్ట్రాల్లో ఉన్న రైతులతో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రైతులు ప్రమాదంలో పడతారని తెలిపారు. మన దేశంలో కూడా అన్నదాతలు మొక్కజొన్న, జొన్న, సోయాబీన్, పత్తి పంటలని ఎక్కువగా పండిస్తూ జీవనం సాగిస్తున్నారని వివరించారు. అమెరికా దేశం నుంచి ఈ పంటలను దిగుమతి చేసుకోవడం వల్ల తెలంగాణలో ఉన్న రైతులంతా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో రైతులకు సంబంధించిన ఓ కార్యక్రమానికి హరీశ్‌రావు ఇవాళ (శనివారం) హాజరయ్యారు. వివిధ స్టాల్స్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని వ్యవసాయం చేస్తే మంచి లాభాలు పొందే అవకాశం ఉందని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వస్తున్న యాంత్రిక పరికరాలను ఉపయోగించుకోవాలని దిశానిర్దేశర చేశారు.

# విద్యా సామాగ్రి పంపిణీ...

## కారేపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జనసేన ఆధ్వర్యంలో విద్యా సామాగ్రి పంపిణీ

నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలోని కారేపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉచితంగా పుస్తకాలు మరియు పెన్నులు పంపిణీ చేశారు. జనసేన పార్టీ సామాజిక బాధ్యతలో భాగంగా, పేద విద్యార్థులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పార్టీ ప్రతినిధులు తెలిపారు. ?ఈ సందర్భంగా భీంగల్ జనసేన కోఆర్డినేటర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. రేపటి తరానికి నాణ్యమైన విద్యను అందించడమే జనసేన ఆశయమని, దానికి అనుగుణంగానే ఈ సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని విద్యార్థులను మరియు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయ బృందం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బంజారా సమాజానికి సద్గురువు సంత్ సేవాలాల్ మహారాజ్

చదువుతో ఆత్మవిశ్వాసం,

విద్యతోనే గౌరవం, ప్రతిష్టలు లభిస్తాయి,

రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు,

సభా వేదికపై గిరిజన సాంప్రదాయ దుస్తులతో వచ్చిన మహిళ గిరిజనులతో

మంత్రి జూపల్లి కృష్ణారావు కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆడి పాడారు

ఈ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో మంత్రి, కలెక్టర్ వీక్షించారు

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 21నేషనలిస్ట్ వాయిస్**

బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చూపిన సన్మార్గాలు ప్రతి ఒక్కరికీ ఆచరణీయమని, వారి మార్గదర్శకంలో గిరిజన బంజారాలు అభివృద్ధి చెందాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి ఉత్సవాలను శనివారం జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కొల్లాపూర్ పట్టణంలోని సేవాలాల్ భవన్ లో సాంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించారు. కొల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నలుమూలల ఉన్న తాండాల నుండి గిరిజనులు హాజరు కాగా లంబాడి మహిళలు తమ సాంప్రదాయ దుస్తులతో మహిళలు నృత్యాలతో అలరించారు.ముందుగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కొల్లాపూర్ పట్టణంలోని మాధవ స్వామి గుడి నుండి కొల్లాపూర్ ఈదమ్మ రోడ్డు మార్గం గుండా సభ స్థలం వరకు ర్యాలీతో గిరిజన సాంప్రదాయ నృత్యాలతో వేలాదిమంది గిరిజన మహిళ యువతి యువకులతో కలిసి కలెక్టర్ బంజారాల తలపాగా ధరించి నృత్యాలు చేస్తూ పాల్గొన్నారు. సేవాలాల్ మహారాజ్, మేరమ యాడి దేవతకు మహాబోగ్ (హోమం) కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, లంబాడి పూజారులతో కలిసి సాంప్రదాయ బద్దంగా హోమంలో నెయ్యి, కడావ్ ప్రసాదం వేసి నైవేద్యం సమర్పించారు. నాగర్ కర్నూలు జిల్లాలోని సమస్త ప్రజలు ఆయురారోగ్యాలు, ధన ధాన్యాలతో వర్ధిల్లె విధంగా ఆశీర్వదించాలని ప్రార్థించారు. ఈ వేడుకలో సంప్రదాయ దుస్తులు, ఆభరణాలు, పూజా విధానాలు ప్రత్యేక ఆకర్షణగా, బంజారాల సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ కుల పూజారితో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ,ఒఒఒ. బంజారా సమాజ ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ సమాజ శ్రేయస్సు కోసం చూపించిన మార్గం ఆదర్శనీయమని అన్నారు. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి గిరిజన తండాలో చదువు రాని వారికి చదువు వచ్చిన యువకులు, విద్యార్థులు సహకరించేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని మంత్రి తెలిపారు. అలాగే ప్రతి గ్రామంలో లైబ్రరీలను ఏర్పాటు చేసి ప్రజలలో పఠన సంస్కృతిని పెంపొందించడంతో పాటు, వారి జ్ఞానాన్ని విస్తరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా వాతావరణాన్ని బలోపేతం చేయడం ద్వారా సమాజ అభివృద్ధికి పటిష్టమైన పునాది వేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని, మనుషులు ఊపిరి ఉన్నంతవరకు విలువలతో కూడిన జీవితాన్ని కొనసాగించాలని మంత్రి సూచించారు. జీవితంలో నైతిక విలువలు, నిజాయితీ, క్రమశిక్షణ వంటి గుణాలు వ్యక్తిని ఉన్నత స్థాయికి తీసుకెళ్తాయని అన్నారు. అదేవిధంగా, గిరిజన ప్రాంతానికి సంబంధించిన పెండింగ్ పనులన్నింటినీ త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు. ప్రజల అభిలాషలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ, ఆధ్యాత్మిక మరియు సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సంత్ సేవాలాల్ను ప్రార్థించే విధంగా కొల్లాపూర్ నియోజకవర్గంలో మంచి స్థలాన్ని ఎంపిక చేసి సంత్ సేవాలాల్ గుడిని నిర్మిస్తామని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావుమంత్రి హామీ ఇచ్చారు. సేవాలాల్ మహరాజ్ ఆదర్శ ప్రాయుడు,బంజారాల ఆధ్యాత్మిక గురువు సేవాలాల్ మహరాజ్,సంత్ సేవాలాల్ ఆశయాల సాధనకు విద్యే మార్గంనాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్అనంతరం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ, ఒఒఒ సంత్ సేవాలాల్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని కోరారు. వారు చూపిన మార్గాన్ని అనుసరిస్తూ గిరిజన సమాజ అభివృద్ధికి అందరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా









సమాజానికి ఉపయోగపడే విధంగా జీవించడం ద్వారానే మనిషి జీవితానికి అర్థం వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. మంచి ఆలోచనలు, సత్సంస్కారాలు మరియు సేవా భావం కలిగి ఉండటం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. తాను గిరిజన ప్రాంతం నుండి ఈ స్థాయికి రావడానికి ప్రధాన కారణం విద్యేనని కలెక్టర్ పేర్కొన్నారు. విద్య ఉన్నప్పుడే సమాజంలో గౌరవం, కీర్తి, ప్రతిష్టలు లభిస్తాయని చెప్పారు. విద్య వ్యక్తిగత అభివృద్ధికే కాకుండా సమాజ అభ్యున్నతికి కూడా దోహదపడుతుందని వివరించారు. చదువు వల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, జీవితంలో సరైన దిశగా ముందుకు సాగేందుకు అది మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు. ప్రతి కుటుంబం తమ పిల్లల విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ లంబాడీల గిరిజన భాషలో సూచించారు. గిరిజన ప్రాంతాల్లో జీవించే గిరిజనులు మద్యానికి బానిస కాకుండా ఉండాలని, ఆరోగ్యం కాపాడుకోవాలని పిల్లల కుటుంబ జీవితాలను ప్రభావితం చేసేలా వ్యక్తిగత పరిశుభ్రత సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ జీవించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రఖ్యాత మానసిక నిపుణులు డాక్టర్ లక్ష్మణ్ , కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి వివిధ శాఖల అధికారులు వివిధ గిరిజన సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మున్సిపల్ చైర్మన్ నీ అవమానిస్తే సహించం

- భూక్య రవి నాయక్ సేవాలాల్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ఫిబ్రవరి 21.**

జిల్లాలో గిరిజన మహిళగా ప్రజల ఆశీస్సులతో ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ పై అవమానకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని సేవాలాల్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి భూక్య రవి నాయక్ అన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధిని కేవలం రాజకీయ కక్షతో లక్ష్యంగా చేసుకోవడం సిగ్గుచేటని ఒకరిద్దరు వ్యక్తులు ఎన్నికల్లో ఓడించారనే నెపంతో ఇలాంటి దిగజారుడు చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.గిరిజన మహిళకు చైర్మన్ పదవి రావడం ఇతర పార్టీలకు నాయకులు కొందరు జీర్ణించుకోలేకపోవడం దురదృష్టకరం అని విమర్శించారు.ఇది వ్యక్తిగత దాడి మాత్రమే కాకుండా గిరిజన మహిళ గౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నమని అన్నారు.ఇలాంటి అవమానకర ఘటనలకు పాల్పడిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికార యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని భూక్య రవి నాయక్ డిమాండ్ చేశారు.లేకపోతే సేవాలాల్ సేన ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.



# ఘనంగా శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి

## భోగ్ బండార్ నిర్వహిస్తున్న గిరిజనులు

**హుస్నాబాద్ ఫిబ్రవరి 21 నేషనలిస్ట్ వాయిస్**

శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేట మండలం చాపగాని తండాలో గిరిజన అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూక్య వీరన్న నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పీఠాధిపతి మహారాజ్ తో కలిసి వీరన్న నాయక్ విచ్చేసి భోగ్ బండార్ నిర్వహించారు. ఈ సందర్భంగా భూక్యా వీరన్న నాయక్ మాట్లాడుతూ... శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గొప్ప మహనీయుడన్నారు. గిరిజనుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేశారని,ఆ కాలంలోనే బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా గిరిజనుల కోసం పోరాడారని చెప్పారు. సేవాలాల్ మహారాజ్ అనంతపురం జిల్లాలోని సేవగడ్ తండాలో జన్మించారు. సేవాలాల్ మహారాజ్ తల్లిదండ్రులు భీమా నాయక్, ధర్మని బాయ్, సేవాలాల్ మహారాజ్ దేశవ్యాప్తంగా తిరిగారు. సేవాలాల్ ఆశీస్సులు గ్రామ ప్రజలు మరియు మండల ప్రజలకు సుభిక్షంగా ఉండాలి అని కోరుకున్నారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దారావత్ తిరుపతి నాయక్, శ్రీనివాస్ నాయక్, తరుణ్ నాయక్, వెంకన్న నాయక్, అంగన్వాడి టీచర్లు మరియు తండా ప్రజలు పాల్గొన్నారు.



# 102 అంబులెన్స్ లో ఉత్తమ సేవపురస్కారాలు అందుకున్న సిబ్బంది

**జన్నారం 21 ఫిబ్రవరి నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 102 అంబులెన్స్ ద్వారా అత్యుత్తమ సేవలను అందించడంలో మంచిర్యాల జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది.అదేవిధంగా మంచిర్యాల జిల్లా నుండి అత్యంత సేవలు అందించిన 102 సర్వీస్ నందు అత్యుత్తమ సేవలందించిన పైలెట్ కొట్టే రవికుమార్ కు,ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ చుంచు తిరుపతి, 108 తెలంగాణ వ్యాప్తంగా ఉత్తమ సేవలందించినందుకు శనివారం మంచిర్యాల కలెక్టర్ దీపక్ కుమార్ సార్ చేతుల మీదుగా స్టార్ పైలెట్ అవార్డులను అందుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ సామ్రాట్,మంచిర్యాల జిల్లా కోఆర్డినేటర్ కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.



# నారాయణపేట లోని బాలసదనం మరియు వృద్ధాశ్రమం లను తనిఖీ

## అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే. అవినాష్

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 21నేషనలిస్ట్ వాయిస్**



తెలంగాణా రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ మరియు నారాయణపేట జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు శనివారం నాడు నారాయణపేట పట్టణంలోని బాల సదనం మరియు వృద్ధాశ్రమం లను నారాయణపేట అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే. అవినాష్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ అనాథ పిల్లలని, వృద్దులను ఆశ్రమ నిర్వాహకులు మంచిగా చూసుకోవాలని వారికి మౌలిక సౌకర్యాలు, ఆరోగ్య పరీక్షలు సక్రమంగా చేయించాలని తెలిపారు. హాజరు పట్టికను పరిశీలించి, అందరూ ఉన్నారా, సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ఆరా తీశారు. సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని. ఆశ్రమ నిర్వాహకులకు న్యాయమూర్తి ఆదేశించారు. రోజు ఆహార దిన పట్టికను అడిగి వసతులను, దిన వస్తువులను ఆహార ధాన్యాల నాణ్యత మరియు త్రాగు నీరు, పరిశుభ్రత, రిజిస్టర్లను, సీసీటీవీ ఫుటేజ్ లను, మూవ్మెంట్ రిజిస్టర్స్, ఆఫీస్ ఆర్డర్స్ ప్రకారం అడ్మిషన్స్ తీసుకుంటున్నారా, ఆఫీసర్ ఆర్డర్ ప్రకారము సంబంధించిన వాళ్ళకు అప్పచెపుతున్నారా లేదా తగిన రిజిస్టర్లు పరిశీలించారు. రోజువారీ ఆహార దిన పట్టికను పరిశీలించి, వాటి ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని తెలిపారు. బాత్రూమ్స్, బెడ్ రూమ్స్ శుభ్రంగా ఉంచాలన్నారు. తదనంతరము పిల్లలకు మరియు వృద్దులకు పండ్లను పంపిణీ చేశారు. వృద్దుల అవసరాలను అడిగి తెలుసుకున్నారు.



# సంపాదకీయం

## నయా నియంతృత్వంలో ట్రంప్

ట్రంప్ కారణంగా ప్రపంచ దేశాలకు పీడతప్పడం లేదు. సుంకాలపై అమెరికా సుప్రంకోర్టు చెంప ఛెళ్లు మనిపించినా తగ్గేది లేదంటున్న ట్రంప్‌తో చిక్కులు, ముప్పు తప్పేలా లేదు. ఎందుకంటే ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నాయని, సుప్రీం తీర్పును అధ్యయనం చేస్తున్నామని ప్రకటించారు. ఇది ఓ రకంగా అమెరికా పౌరులకే కాకుండా, ప్రపంచ పౌరులకు కూడా అశనిపాతం లాంటిది. ఇంకా చెప్పాలంటే ప్రపంచానికి ట్రంప్ ఇప్పుడు గుదిబండగా మారారు. ఆయన యుద్ధ పిపాస కూడా ప్రపంచ దేశాలకు శాపంగా మారుతోంది. అధికారం లేకున్నా.. అత్యవసర చట్టం కింద అడ్డగోలు సుంకాలు విధిస్తామంటే కుదరదని.. అది రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. సుంకాలు విధించే అధికారం కాంగ్రెస్‌కే ఉంది తప్ప.. రాజ్యాంగ నిర్మాతలు ఆ హక్కును కార్యనిర్వాహక శాఖకు అప్పగించలేదని స్పష్టం చేసింది. ట్రంప్ నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని కోర్టు చెబితే.. సర్వోన్నత న్యాయస్థానం తీర్పు అమెరికా ప్రయోజనాలకే విరుద్ధంగా ఉందంటూ ట్రంప్ మండిపడ్డారు! విదేశీ శక్తుల ప్రభావానికి లోనయ్యారంటూ జడ్జీలపైనే ఆరోపణలు చేశారు. వారు అమెరికాకే అవమానకరమని దుయ్యబట్టారు. సుంకాలపై తగ్గేదేలేదని..వాటి స్థానంలో ప్రత్యామ్నాయ మార్గాలను అమలుచేస్తామని తేల్చిచెప్పారు. వేరే చట్టాల కింద..అన్ని దేశాలపైనా 10శాతం ప్రత్యామ్నాయ సుంకాలు విధిస్తున్నట్టు ప్రకటించారు. అంటే కోర్టులన్నా ట్రంప్ లెక్కచేయడం లేదని అర్థం చేసుకోవాలి. ఇది ఓ రకంగా చెప్పాంటే నాజీలను మించిన నియంతృత్వ ధోరణిలో ట్రంప్ ఉన్నారు. నాజీనేత హిట్లర్‌ను మించిన నియంతగా ఇప్పుడు ట్రంప్ అవతరించాడు. ముక్కుపిండి సుంకాలు విధించడం, యుద్ధాలతో బెదరించడం అలావాటు చేసుకున్న ఆధునిక నియంతలా ట్రంప్ మారాడు. ఇది ప్రపంచానికి ఓ హెచ్చరిక కావాలి. 'విమోచన దినం' పేరుతో గత ఏడాది ఏప్రిల్ 2వ తేదీన.. అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం కింద పలు దేశాలపై ఆయన విధించిన భారీ టారిఫ్‌లను కొట్టేస్తూ శుక్రవారం తీర్పు నిచ్చింది. ఆ చట్టం కింద ఇతర దేశాలతో వాణిజ్యాన్ని నియంత్రించే హక్కు మాత్రమే ఉంటుంది తప్ప సుంకాలు విధించే హక్కు ఉండదని తేల్చిచెప్పింది. తన అధికార పరిధిపై ట్రంప్ చేసిన అత్యంత వివాదాస్పద వాదనలను తోసిపుచ్చింది. అమెరికా రాజ్యాంగం ప్రకారం పన్నులు విధించే అధికారం కాంగ్రెస్‌కే ఉంటుందని.. టారిఫ్‌లు కూడా పన్నుల్లో భాగమేనని మెజారిటీ జడ్జిలు స్పష్టం చేశారు. అయితనా జడ్జిల తీర్పును తప్పు పట్టారు. ఇది న్యాయవ్యవస్థ ఉనికికి కూడా సవాల్ లాంటిదే. సుప్రీం తీర్పును కూడా సవాల్ చేసే స్థితికి ఇప్పుడు ట్రంప్ ఎదిగారంటే ఏమవుతుందో అన్న భయం అమెరికన్ల లోనే ఎక్కువగా ఉంది. టారిఫ్‌ల రూపంలో తాము కట్టిన సొమ్మును తిరిగి చెల్లించాలంటూ అతి పెద్ద వేర్‌హౌస్ చైన్ కాస్ట్‌కో సహా పలు కంపెనీలు ఇప్పటికే దిగువ కోర్టులకు క్యూ కట్టిన నేపథ్యంలో.. ఆ పక్రియ సంక్లిష్టంగా ఉండొచ్చని న్యాయమూర్తి బ్రెట్ క్యావనో అభిప్రాయపడ్డారు. అంతేకాదు.. ఆయన తన తీర్పులో భారత్‌పై విధించిన 25శాతం అదనపు సుంకాల గురించి కూడా ప్రస్తావించారు. చైనా, యూకే, జపాన్, ఇతర దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడానికి అధ్యక్షుడు ఈ సుంకాలను ఒక సాధనంగా ఉపయోగించుకున్నారు. రష్యా నుంచి చమురు కొంటున్న భారత్‌పై అదనంగా 25శాతం సుంకాలను విధించారు. రష్యా చమురు కొనబోమని భారత్ హామీ ఇవ్వడంతో ఆ సుంకాలను తొలగించారని క్యావనో గుర్తుచేశారు. ఇక.. ఈ తీర్పుతో అమెరికా స్టాక్ మార్కెట్ సూచీల్లో పెరుగుదల కనిపించింది. అంటే ఓ రకంగా మార్కెట్లు కూడా సుంకాల బారిన పడి విలవిల్లాడుతున్నాయని గుర్తించాలి. ట్రంప్ విధించిన టారిఫలతో అమెరికా ప్రభుత్వం గత ఏడాది ఏప్రిల్ నుంచి డిసెంబరు 14 దాకా 3,01,000 మందికిపైగా దిగుమతిదారుల నుంచి 133 బిలియన్ డాలర్లు అంటే రూ.12 లక్షల కోట్లు వసూలు చేసింది. ఆ తర్వాత నుంచి ఇప్పటిదాకా వసూలైన మొత్తం కూడా కలిపితే అది 175 బిలియన్ డాలర్ల రూ.16 లక్షలకోట్లకు పైగానే ఉంటుందని అంచనా. ఇవి ఓ దేశ బడ్జెట్‌కన్నా ఎక్కువే. ట్రంప్ ప్రారంభించిన ఈ వాణిజ్య యుద్ధం.. అమెరికా వాణిజ్య భాగస్వాములతో సంబంధాలను దెబ్బతీయడమే కాక, ఆర్థిక మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో తీవ్ర అనిశ్చితికి కారణమైంది. ట్రంప్ టారిఫ్ విధానాలు చట్ట విరుద్ధమని సుప్రీంకోర్టు తేల్చి చెప్పినట్లైందని కెనడా అభిప్రాయపడింది. తీర్పు ప్రభావాన్ని అధ్యయనం చేస్తున్నామని యూరోపియన్ యూనియన్ తెలిపింది. పరిస్థితులు ఎలా ఉన్నా అమెరికాతో తమ ప్రత్యేక వ్యాపార, వాణిజ్య సంబంధాలు కొనసాగుతాయని బ్రిటన్ తెలిపింది. అమెరికాతో కలిసి పనిచేస్తామంది. ట్రంప్ టారిఫ్‌ల వల్ల నష్టపోయిన వ్యాపారసంస్థలు, డెమొక్రాట్ల పాలనలో ఉన్న 12 అమెరికా రాష్ట్రాలు కోర్టును ఆశ్రయించాయి. ట్రంప్ తన అధికార పరిధిని మించి ఈ చట్టాన్ని వాడారని, పన్నులు వేసే అధికారం అధ్యక్షుడికి లేదని దిగువ కోర్టు తీర్పు ఇచ్చింది. ట్రంప్ సర్కారు ఆ తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేయగా.. సుప్రీం కూడా ఆ తీర్పును సమర్థించింది. ఈ తీర్పును వెలువరించిన ధర్మాసనంలో.. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు నియమించిన ముగ్గురు కన్జర్వేటివ్ జడ్జీలు ఉన్నారు. దీంతో తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా వస్తుందని చాలా మంది భావించారు. ట్రంప్ కూడా.. ఇది అమెరికా చరిత్రలోనే అత్యంత ముఖ్యమైన కేసుల్లో ఒకటని.. ఒకవేళ తీర్పు వ్యతిరేకంగా వస్తే అది దేశ ఆర్థిక వ్యవస్థకు గట్టి దెబ్బ అవుతుందని హెచ్చరించారు. అయితే ఈ దశలో ట్రంప్ మొండివైఖరి కారణంగా అమెరికా పెత్తనం చెలాయించాలన్న పట్టుదల కనిపిస్తోంది. ప్రపంచ దేశాలు ఏమైనా తనకు అక్కర్లేదన్న ధోరణి కనిపిస్తోంది.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

### అంకిరావుపల్లిలో మంత్రి విస్తృత పర్యటన,
### గ్రామ సమస్యలపై అధికారులతో సమీక్ష,
### లబ్ధిదారులకు ఇందిరమ్మ చీరల పంపిణీ,
### పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ
### మంత్రి జూపల్లి కృష్ణారావు,

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 21 నేషనలిస్ట్ వాయిస్**

గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. శనివారం కొల్లాపూర్ మండలం అంకిరావుపల్లి గ్రామంలో మంత్రి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి గ్రామంలోని పలు వార్డులను పరిశీలించి, స్థానికులతో ముఖాముఖి చర్చించారు.గ్రామస్థాయిలో విద్య, వైద్యం, విద్యుత్ సరఫరా, వ్యవసాయం, ఆర్టీసీ బస్సుల సౌకర్యం వంటి మౌలిక వసతులపై మంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు. ముఖ్యంగా 'ఇందిరమ్మ ఇళ్ల' నిర్మాణ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజలకు జవాబుదారీగా ఉంటూ క్షేత్రస్థాయిలో పనులు పూర్తి చేయాలని, స్పష్టం చేశారు.అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు మంత్రి జూపల్లి కృష్ణారావు 'ఇందిరమ్మ చీరలను' పంపిణీ చేశారు. అంకిరావుపల్లి పర్యటన అనంతరం మంత్రి జూపల్లి కొల్లాపూర్‌లోని తన క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన రెవెన్యూ, అటవీ శాఖ అధికారులతో పాటు ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. భూ సమస్యలు, అటవీ అనుమతులు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో ఎదురవుతున్న అడ్డంకులపై చర్చించినారు.





## నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు శిక్షణ పూర్తి

**ఇబ్రహీంపట్నం, 21 ఫిబ్రవరి నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండల ఆఫీస్ కార్యాలయంలో ఐదు రోజులుగా నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు శిక్షణా కార్యక్రమం ఇవ్వడం జరిగిందని ముకునూరు గ్రామ సెక్రెటరీ రాజ్ కుమార్ తెలియజేశారు. ఇందులో భాగంగా చివరి రోజు ఎంపీడీవో బాల శంకర్ చేతులమీదుగా శిక్షణ తీసుకున్న వార్డు సభ్యులకు సర్టిఫికెట్లు ఇచ్చి ఈ కార్యక్రమం విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగిందని అలాగే ఎంపీ ఓ షాకిరణ్, సూపర్డెంట్ జంగయ్య, శిక్షణ అధికారులు రాజ్ కుమార్, సంపత్ పరాన్, వివిధ అధికారులు, వార్డు సభ్యులు పాల్గొని నేటితో శిక్షణ కార్యక్రమం ముగించమైనది. సెక్రటరీ రాజ్ కుమార్ తెలియజేశారు.



## రాణిగంజ్ డిపో మేనేజర్ ఏ. శ్రీధర్ జన్మదిన శుభాకాంక్షలు

**సికింద్రాబాద్ నేషనలిస్ట్ వాయిస్**

శ్రీధర్ ఆధ్వర్యంలో డిపో మరిన్ని విజయాలు అందుకోవాలని, ఆయన ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుందాం. ఈ సందర్భంగా డిపో సిబ్బంది మరియు కార్మికులు కలిసి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ వేడుకకు సంబంధించిన ఆర్టీసీ కార్మికులు పూలమాలలతో కేకు కట్ చేయించాడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహమ్మద్ అలీ, ఏ ఎమ్ ఎఫ్ గోవింద్, సుద్దాల సురేష్, మహమ్మద్ రషీద్, ఎన్ శీను, కంట్రోలర్ మల్లయ్య, సజావుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



# గురు నానక్ విద్య సంస్థలలో జాతీయ స్థాయిలో ఏ ఐ సమ్మిట్ 2026




Address by Chief Guest Gopala Krishna Kuppuswamy
Co-Founder of Cognida.ai Hyderabad to students andı faculty
of Guru Nanak Institutions on the occasion of AI Summit held in the campus




**ఇబ్రహీంపట్నం, 21 ఫిబ్రవరి నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం సమీపంలోని గురు నానక్ విద్య సంస్థలో ఇంజనీరింగ్ విద్యార్థులలో కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్), నూతన ఆవిష్కరణలు పరిశోధనలను ప్రోత్సహించే దిశగా విద్యార్థులు పరిశోధకులకు తమ వినూత్న ఆలోచనలు, కొత్త పరిశోధనా ఫలితాలు మరియు (ఏ.ఐ) రంగంలోని స్టార్టప్ అవకాశాలను పేపర్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్ స్టార్టప్ ఎక్స్‌పో ద్వారా వేదికను కల్పించడం, యూ జి. పి జి విద్యార్థుల కోసం జాతీయ స్థాయిలో ఏ ఐ సమ్మిట్ ను నిర్వహించడం జరిగింది. ఈ సమ్మిట్‌లో వివిధ విద్యాసంస్థలు రాష్ట్రాల నుండి 200కి పైగా బృందాలు, 600కు పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా గోపాలకృష్ణ కుప్పుస్వామి సహ వ్యవస్థాపకులు, కాగ్నిడా.ఏ ఐ, హైదరాబాద్ పాల్గొని ఏ ఐ ఆధారిత వ్యాపారాలు పరిశ్రమల మార్పుపై ప్రసంగిస్తూ విద్యార్థులు తమ రంగ నైపుణ్యాన్ని ఏ ఐ సామర్థ్యాలతో కలిపి విస్తృత స్థాయిలో స్టార్టప్‌లు నిర్మించాలని, సాంకేతిక పరిణామాలకు అనుగుణంగా మారుతూ ఉండాలని సూచించారు. అతిథిగా డా. ప్రవీణ్ గొర్ల ప్రిన్సిపల్ రీసెర్చ్ విశ్వం. ఏ.ఐ, అండ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు, స్వేచ్ఛ తెలంగాణ పాల్గొని జనరేటివ్ ఏ ఐ ఓపెన్ ఏ ఐ పరిశోధనలపై ప్రసంగించారు. విద్యాసంస్థల వైస్ చైర్మన్ గురు నానక్ యూనివర్సిటీ ఛాన్సలర్ సర్దార్ గగన్‌దీప్ సింగ్ కోహ్లీ సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ. ఏ ఐ ప్రాముఖ్యత గురించి ప్రసంగించారు. విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ గురు నానక్ యూనివర్సిటీ ఉపకులపతి డా. హెచ్.ఎస్. సైనీ ఏ ఐ పరిశోధనలపై సంక్షిప్తంగా వివరించారు. డా. శ్రీనాథ రెడ్డి , డైరెక్టర్, డా. రిషి సయాల్ అసోసియేట్ డైరెక్టర్, శ్రీ ఎస్. మధు హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్, ఏ ఐ ఏం ఎల్, ఏ ఐ అండ్ ఐ ఓ టీ పాల్గొని ప్రసంగించారు. వాల్యూయేటర్లుగా వి. కిషోర్ ప్రాజెక్ట్ మేనేజర్, విప్రో టెక్నాలజీ, డా. రామకృష్ణ ప్రొఫెసర్, సి బి ఐ టీ డా. టి. మమత ప్రొఫెసర్, శ్రీనిధి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ వ్యవహరించారు. తదనంతరం విజేతలకు అతిథులు బహుమతుల ప్రదానం చేసారు.

## లోత్తొర్రే లోని ఎం పీ పీ ఎస్ టీచర్స్,పేరెంట్స్ సమావేశం

**జన్నారం 21 ఫిబ్రవరి (నేషనలిస్ట్ వాయిస్)**

మంచిర్యాల జిల్లా నుండి జన్నారం మండలం శనివారం ఉపాధ్యాయులు పోషకుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.నిర్వహించారు. ఈ సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న లోతొర్రే సర్పంచ్ బోడ శంకర్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లల్ని బడిలో చేర్పించాలనీ, సరియైన సమ యానికి స్కూల్ కు పంపించాలని సూచించారు. స్కూల్ టైం లో పిల్లలు స్కూల్ నుండి బయటకు రాకూడదని తెలిపారు.అలాగే స్కూల్ పిల్లలను రెగ్యులర్ గా ఉదయం 9:00 గంటల వరకు స్కూల్ కి పంపించాలని పేరెంట్స్ కి సూచించారు. స్కూల్ పిల్లలకు ఫర్నిచర్, స్కూల్ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మిస్తామని, స్కూల్ టీచర్స్ కు హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో ఉప సర్పంచ్ మండాడి నానేశ్వర్, పంచాయతీ కార్యదర్శి రమేష్, స్కూల్ ఛైర్మన్ యమునజ్యోతిరం,స్కూల్ టీచర్స్ స్పందన, కుమారస్వామి , శేఖర్, పేరెంట్స్ పాల్గొన్నారు.



# జగ్గుతండా పంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,ఫిబ్రవరి 21.**

బయ్యారం మండలం జగ్గుతండ గ్రామపంచాయతీ పరిధిలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు.సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ, ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి,వార్డు సభ్యులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ జయంతి మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సొంతింటి కల రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు.విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పకుండా ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మక్కల దుర్గరావు,కంద్రాతి యాకేష్,ఈసం పావని,బానోత్ స్వాతి,,ధర్మసోత్ కవిత,గ్రామ పెద్దలు,యువకులు, ప్రజలు లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.



# అన్ని సబ్జెక్టులు చదవాలి.. రాయాలి

## - గత ప్రశ్నాపత్రాలు సాధన చేయాలి - ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

## - అల్మాస్ పూర్ వద్ద ఉన్న కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ

**నేషనలిస్ట్ వాయిస్జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21**

పదో తరగతి విద్యార్థులు అన్ని సబ్జెక్టులు చదవాలి.. రాయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్ పూర్ వద్ద ఉన్న కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం తనిఖీ చేశారు. ముందుగా ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లు పరిశీలించారు.కిచెన్, వంట గది, స్టోర్ రూమ్, భోజనానికి వినియోగించే ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. తరగతి గదుల్లో బోధన కొనసాగుతుండగా, పరిశీలించారు. పదో తరగతి గదికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. అన్ని సబ్జెక్టుల సిలబస్ పూర్తి అయిందా అని ఇంచార్జి కలెక్టర్ ఆరా తీశారు. సైన్స్ కు సంబంధించి ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులతో నాడీకణ నిర్మాణ నమూనాను బోర్డుపై గీసి దాని భాగాలు వివరిం చాలని సూచించారు. పలువురు విద్యార్థులు గీయగా, వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి కీలకమని తెలిపారు. విద్యార్థులు ఒక ప్రణాళిక రూపొందించుకొని ప్రతి సబ్జెక్టుకు సంబంధించి గత ప్రశ్నాపత్రాలు సాధన చేయాలని సూచించారు. ఆ సమాధానాలను మరోసారి సమీక్ష చేసుకోవాలని పేర్కొన్నారు. పదో తరగతి మార్కులే ఉన్నత విద్యాభ్యాసంలో కీలకంగా మారుతాయని వివరించారు. ఇప్పటి అంశాలే రానున్న తరగతుల్లో మరింత విస్తృతంగా ఉంటాయని తెలిపారు. మంచిగా చదివి వివిధ ఉన్నత ఉద్యోగాలు, వృత్తుల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. కెరీర్ లో స్థిరపడిన



తరువాతే మిగితా విషయాలు ఆలోచించాలని సూచించారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి విద్యాలయంపైన అదనపు తరగతి గదుల నిర్మాణాలపై టీజీఈడబ్ల్యూఐడీసీ ఏఈల నుంచి ఆరాతీశారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు.

# జిపి కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

## - మండల అధ్యక్షులు సైదులు

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 21 నేషనలిస్ట్ వాయిస్**

తెలకపల్లి :గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షులు సైదులు అన్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 23న జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లేందుకు శనివారం ఎంపీ ఓ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కు గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు, కార్మికుల పర్మనెంట్, కొత్త పాలకవర్గం ఏర్పడ్డ సర్పంచులు కార్మికుల ఎవరిని తీసివేయకూడదని కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లనున్నట్లు వారు తెలిపారు ఈనెల 23న ఉదయం 9 గంటలకు కలెక్టర్ కార్యాలయానికి అధిక సంఖ్యలో గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొనాలని వారు తెలిపారు.మండల అధ్యక్షులు సైదులు తోపాటు మండల సహాయ కార్యదర్శి మహేష్, ఉపాధ్యక్షులు వీరస్వామి, సహాయ కార్యదర్శి బాలయ్య, సహాయ కార్యదర్శి బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.



# వైన్ షాపుల అక్రమాలపై అధికారుల మౌనం ఎందుకు?

**నెక్కొండ 21 ఫిబ్రవరి నేషనలిస్ట్ వాయిస్**

నెక్కొండ మండల కేంద్రంలో నడుస్తున్న నాలుగు వైన్ షాపులు సిండికేట్‌గా మారి ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారనే ఆరోపణలు రోజురోజుకు పెరుగుతున్నాయి. వినియోగదారులు, చిన్న దుకాణదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ప్రజల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. షాపు నిర్వాహకులు పరస్పరం కుమ్మక్కై ధరలను పెంచి, బెల్ట్ షాపులకు కూడా అధిక రేట్లకు సరఫరా చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.ప్రతి మద్యం బాటిల్‌పై ప్రత్యేక స్టిక్కర్లు అతికించి అదనపు ధరలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. క్వార్టర్ బాటిల్ పై 20, ఆఫ్ బాటిల్ పై 40, ఫుల్ బాటిల్ పై 80, బీరు బాటిల్ పై 20 రూపాయల చొప్పున ఎమ్మార్పీకి మించి






వసూలు చేస్తున్నారని వినియోగదారులు చెబుతున్నారు. స్టిక్కర్ లేకుండా విక్రయించడం లేదని, ప్రశ్నించిన వారిపై బెదిరింపులకు దిగుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇక బెల్ట్ షాపుల విషయంలో పరిస్థితి మరింత క్లిష్టంగా ఉందని తెలుస్తోంది. వైన్ షాపు యజమానులు గ్రామాలకు వెళ్లి దుకాణాల్లో నిల్వ ఉంచిన బాటిల్లను తనిఖీ చేస్తూ, తాము నిర్ణయించిన ధరలకు మాత్రమే అమ్మాలని ఒత్తిడి తీసుకొస్తున్నారని చిన్న వ్యాపారులు వాపోతున్నారు. దీంతో చిన్న దుకాణదారులు మానసికంగా తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని సమాచారం. అధికారులు ఉన్నప్పటికీ షాపు యజమానులే తనిఖీలు నిర్వహించడం ఎక్సైజ్ శాఖ పనితీరుపై అనేక ప్రశ్నలు లేవనెత్తుతోంది. స్టిక్కర్ల పేరిట అదనంగా వసూలు చేస్తున్న డబ్బు ఎవరికి వెళ్తుందనే అంశం ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంలో ఎవరైనా ఉన్నతస్థాయి ఆశ్రయం ఉందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ప్రజలు, చిన్న వ్యాపారులు వెంటనే ఎక్సైజ్ శాఖ అధికారులు, పోలీస్ అధికారులు స్పందించి విచారణ జరిపి, ఎమ్మార్పీకి మించి వసూలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. బెల్ట్ షాపులకు సరఫరా చేసే సమయంలో స్టిక్కర్లు అతికించి అదనంగా వసూలు చేస్తున్న వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని కోరుతున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే విక్రయాలు జరిగేలా పర్యవేక్షణ పెంచాలని, వినియోగదారుల హక్కులను రక్షించాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అక్రమాలకు అడ్డుకట్ట వేయకపోతే ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగే అవకాశముందని హెచ్చరిస్తున్నారు.

# సూరారంలో ఉచిత వైద్య శిబిరం

**నేషనలిస్ట్ వాయిస్/చిన్న శంకరంపేట ఫిబ్రవరి 20**

మెదక్ జిల్లా చిన్న శంకరం పేట మండల పరిధిలోని సూరారం గ్రామంలో శుక్రవారం గ్రామపంచాయతీ వద్ద మెడి సిటి ఆసుపత్రి ,మేడ్చల్ వారి సౌజన్యంతో గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో బిపి షుగర్ కంటి పరీక్షలు చెవి ముక్కు గొంతు, వరిబీజము, బీజకుట్టు గడ్డలు, థైరాయిడ్ ,గర్భసంచికి సంబంధించిన సమస్యలు ఆపరేషన్లు చర్మ సమస్యలు మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు సమస్యలు నిర్వహిస్తామని 100 మందికి పైగా గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిలుక నాగరాజు ఉప సర్పంచ్ రావణ బోయిన మల్లేశం , పలకవర్గ సభ్యులు వైద్యులు కుమార్, నాగార్జున , గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం

**సుల్తానాబాద్, ఫిబ్రవరి-21 నేషనలిస్ట్ వాయిస్**

మొదటి బ్యాచ్ లో పద్నాలుగు గ్రామాల కు చెందిన నూట ఇరవై రెండు మంది వార్డు సభ్యులు ఐదు రోజుల పాటు ఈ శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ శిక్షణ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కి సంబంధించిన విధులు గ్రామపంచాయతీకి వచ్చే నిధులు వార్డు సభ్యుల బాధ్యతలు మొదలగు విషయాలపై సమగ్రంగా శిక్షణ ఇవ్వడం జరిగింది. చివరి రోజు ముఖ్య అతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి దివ్యదర్శన్ రావు హాజరై, ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమంలో తెలుసుకున్న విషయాలన్నింటినీ గ్రామాల అభివృద్ధి కొరకు వార్డు సభ్యులు ఉపయోగించాలని గ్రామపంచాయతీ పాలనలో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు ప్రతి పేద వ్యక్తికి అందేలా వార్డు సభ్యుల బాధ్యత తీసుకోవాలని సూచించారు. గ్రామాల అభివృద్ధి తోనే దేశం అభివృద్ధి చెందుతుందని గ్రామాల అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని, గ్రామంలోని ప్రతి వార్డులో ఉన్న సమస్యలు గ్రామపంచాయతీ గ్రామసభలో చర్చించి పరిష్కారం చూపాలని తెలిపారు.శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా శిక్షణకు హాజరైన వార్డు సభ్యులను ఉపసర్పంచులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి మౌనిక కాట్నపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ఓగుల పూజ, రాజేందర్, శిక్షకులు సాగర్ రణధీర్ శివ సురేష్,లు సంబంధిత గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు..





# ఇంటి ఇలవేల్పు ఆలయ అభివృద్ధే లక్ష్యం

## తల్లి జ్ఞాపకర్ధం తనయుల ఔదార్యం

## రూ.లక్ష రూపాయలతో గర్భగుడి సుందరి కరణ

**వెల్గటూర్ ఫిబ్రవరి21 ( నేషనలిస్ట్ వాయిస్)**

తమ ఇంటి ఇలవేల్పు అయిన శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని శ్రీ రామ భక్త ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్ అన్నారు.మార్చి నెలలో జరిగే శ్రీ రేణుక ఎల్లమ్మ కొలుపు లో భాగంగా ఆలయ గర్భ గుడి లో ఆలయ చైర్మన్ యొక్క తల్లి కీ:శే:మెరుగు రామక్క జ్ఞాపకర్ధం ఆమె కుమారులైనటువంటి మెరుగు అశోక్ గౌడ్,మెరుగు శోభన్ గౌడ్,మెరుగు నరేష్ గౌడ్ లు సుమారు రూ.1 లక్ష విలువ గల గ్రానైట్ ను (పాలరాతి) బండను అమ్మ వారి ఆలయంలో వెయిస్తూ ఇంటి ఇలవేల్పు అయిన శ్రీ రేణుక ఎల్లమ్మ పై వారికి ఉన్న భక్తి శ్రద్ధలను చాటుకున్నారు.గతంలో కూడా ఆలయం చుట్టూ నరేష్ గౌడ్ చోరువ తో లచ్చుల గారి శ్రీనివాస్ గౌడ్ సుమారు రూ.ఒక లక్ష యాభై వేల తో ఫ్లోరింగ్ చేయడం జరిగిందని తెలిపారు.రాబోయే రోజుల్లో ఆలయాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు నిరంతరం తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.






# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే!!

**నేషనలిస్ట్ వాయిస్వనపర్తి జిల్లా ప్రతినిధి**

ఖిల్లా ఘనపురం మండలం సోలిపురం గ్రామంలో శనివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో సోలిపూర్ పరిసర ప్రాంతాల్లోని ప్రజలందరికీ వైద్య సేవలు అందించేందుకు సులభతరమవుతుందని దంతో నూతనంగా అతనికి ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు ఖిల్లా గణపురం మండల కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఉందని దానికి అనుబంధం గానే ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించామని వారు పేర్కొన్నారు కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి సాయినాథ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సింధు శేఖర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# జర్నలిస్టు వాడుకునే వనరు కాదు, ప్రజాస్వామ్యానికి మూలస్తంభం

**(నేషనలిస్ట్ వాయిస్) ఫిబ్రవరి 21,పినపాక ప్రతినిధి.**

దేశవ్యాప్తంగా రాజకీయ వ్యవస్థలో ఒక అసహజ ధోరణి రోజురోజుకూ బలపడుతోంది. ఎన్నికల సమయంలో జర్నలిస్టుల ప్రాధాన్యం అమితంగా పెరుగుతుంది. నాయకుల ప్రతి సభ, ప్రతి ప్రకటన, ప్రతి హామీ ప్రజలకు చేరేది జర్నలిస్టుల ద్వారా మాత్రమే. ప్రజల్లో సానుకూల వాతావరణం కల్పించేందుకు వారు అహర్నిశలు శ్రమిస్తారు. కానీ ఎన్నికలు పూర్తయ్యాక, అధికారంలోకి వచ్చిన తరువాత అదే జర్నలిస్టులను పూర్తిగా మరచిపోవడం సాధారణంగా మారింది. ఒక రాజకీయ నాయకుడికి ప్రజలలో మంచి పేరు రావాలంటే మీడియా సహకారం తప్పనిసరి. ప్రచార యాత్రలు, అభివృద్ధి కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు ఇవన్నీ ప్రజలకు తెలియజేసే బాధ్యత జర్నలిస్టులపై ఉంటుంది. ప్రజల స్పందనను నాయకులకు తెలియజేయడంలో కూడా వారు కీలక పాత్ర పోషిస్తారు. అయినప్పటికీ, వారి వృత్తి భద్రత, జీవన ప్రమాణాలు, ఆర్థిక స్థిరత్వం వంటి అంశాలపై రాజకీయ నాయకుల దృష్టి చాలా అరుదుగా పడుతోంది. ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే జర్నలిస్టుల పరిస్థితి మరింత క్లిష్టంగా ఉంది. తక్కువ పారితోషికం, ప్రమాదభరిత పరిస్థితుల్లో పని చేయడం, ఎటువంటి భద్రతా హామీలు లేకపోవడం ఇవన్నీ వారి దైనందిన వాస్తవాలు. ప్రమాద బీమా, ఆరోగ్య సదుపాయాలు, పెన్షన్ వంటి అంశాలు చాలామందికి అందుబాటులో లేవు. అవసరమైనప్పుడు మాత్రమే విలువ ఇవ్వడం, మిగతా సమయాల్లో పట్టించుకోకపోవడం బాధాకరం. ప్రజాస్వామ్యంలో జర్నలిజం నాలుగో స్థంభం అని పిలవబడుతుంది. అది కేవలం ప్రచారం చేసే సాధనం కాదు; ప్రజల గొంతుక. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే వంతెన. అలాంటి వృత్తిని కేవలం ఎన్నికల ప్రయోజనాల కోసం మాత్రమే ఉపయోగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. జర్నలిస్టు




శత్రువు కాదు, ప్రత్యర్థి కాదు అతను ప్రజాస్వామ్యానికి భాగస్వామి. ఇప్పటికైనా రాజకీయ నాయకులు ఆత్మపరిశీలన చేయాల్సిన అవసరం ఉంది. జర్నలిస్టుల సంక్షేమానికి స్పష్టమైన విధానాలు రూపొందించాలి. ఆరోగ్య బీమా, ప్రమాద బీమా, వృత్తి రక్షణ చర్యలు తీసుకోవాలి. గ్రామీణ విలేకరుల సమస్యలను గుర్తించి పరిష్కరించాలి. విమర్శలను శత్రుత్వంగా కాకుండా ప్రజాహిత దృష్టితో స్వీకరించాలి. జర్నలిస్టు ఒక సాధారణ వ్యక్తి కావచ్చు. కానీ అతని కలం అసాధారణ శక్తి కలిగి ఉంటుంది. ఆ కలం ప్రజల ఆశలు, బాధలు, నిజాలను వెలుగులోకి తీసుకువస్తుంది. ఆ కలాన్ని గౌరవించడం అంటే ప్రజాస్వామ్యాన్ని గౌరవించడం. ఎన్నికల సమయంలో మాత్రమే కాదు, ఎప్పటికీ జర్నలిస్టుల పట్ల గౌరవం, సహకారం, బాధ్యత చూపినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం బలపడుతుంది.

## సారపాక జమాయిల్ కర్ర కాంట్రాక్టర్ల ధన దాహానికి నిండుప్రాణం బలి

**(నేషనలిస్ట్ వాయిస్) ఫిబ్రవరి 21,పినపాక ప్రతినిధి.**


-నిలువునా ప్రాణాలు కోల్పోయిన కర్ర కూలీ...ఆదివాసి కోయ బిడ్డల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న జామాయిల్ కర్ర కాంట్రాక్టర్లు...-కూలీలకు సేఫ్టీ గాలికి వదిలేసి..కనీసం ఇన్సూరెన్స్ లు కూడా చూపించకుండా కోయబిడ్డల కుటుంబాలను రోడ్డుకు ఈడుస్తున్న కర్ర కాంట్రాక్టర్లు.... చత్తీస్గడ్ రాష్ట్రానికి చెందిన ఆదివాసి గిరిజనులను కూలికి జామాయిల్ కర్ర నరకటానికి తీసుకువచ్చి వారికి సరైన సదుపాయాలు కలిపంచకుండా ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు ఐటీసీకి జామాయిల్ కర్ర సప్లై చేసే కాంట్రాక్టర్లు...-ఇల్లందులో జామాయిల్ కర్ర నరకడానికి వెళ్ళిన జ+ రాష్ట్రానికి చెందిన గిరిజన యువకుడు కరెంట్ హై టెన్షన్ వైరు తగిలి మృతి... -ఆ మృతి చెందిన వ్యక్తికి నాకు ఎటువంటి సంబంధం లేదు మాకు ఎటువంటి అగ్రిమెంట్ లేదు అని బెదిరిస్తున్న సారపాకకు చెందిన ఐటీసీకి జామాయిల్ సప్లై చేసే ఓ కాంట్రాక్టర్... -ఆ జామాయిల్ కాంట్రాక్టర్ అతని మృతి చెందిన వ్యక్తికి సంబంధం లేదు అని ఓ నియోజకవర్గ అధికార పార్టీకి చెందిన నాయకులతో ఫోన్ చేయించి తప్పించుకుంటున్నట్లు సమాచారం...-ఆదివాసి గిరిజనుల ప్రాణాలంటే లెక్క లేదా.. ఓ ఆదివాసీ నాయకుడైయుండి ఆదివాసీలకు అన్యాయం చేస్తారా అంటూ ప్రశ్నిస్తున్న కొందరు గిరిజన సంఘాల నాయకులు...



## శిక్షణ పొందిన సర్పంచులకు సర్టిఫికెట్లు అందజేసిన మల్ రెడ్డి రంగారెడ్డి

**శంషాబాద్. ఫిబ్రవరి 21. నేషనలిస్ట్ వాయిస్.**

ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులకు శంషాబాద్ మండలంలో ఐదు రోజులపాటు జరిగిన శిక్షణ ముగింపుకు కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం శాసనసభ్యుడు మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శంషాబాద్ ఇబ్రహీంపట్నం. మంచాల. యాచారం. అబ్దుల్లాపూర్ మెట్టు మండలాల సర్పంచులకు శంషాబాద్ మండలంలోని ముచ్చింతల గ్రామంలో గత ఐదు రోజులుగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ముగింపు కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై సర్పంచులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సురేష్. మండల ఎండిఓ మున్ని. మండల పంచాయతీ అధికారి రమేష్. పాలమాకుల సర్పంచ్ కట్కూరి కోటేశ్వర్ గౌడ్. నాకు కూడా సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్. పెద్ద షాపూర్ సర్పంచ్ దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్. మల్కారం సర్పంచ్ బిక్షపతి రెడ్డి. జూకల్ సర్పంచ్ అయిలమ్మ . కవ్వగూడా సర్పంచ్ కుక్కల ఇందిరమ్మ. సుల్తాన్ పల్లి సర్పంచ్ ప్రభాకర్ గౌడ్. కాచారం సర్పంచ్ రామ్ గోపాల్. మదనపల్లి సర్పంచ్ మౌనిక ఆంజనేయులు ముదిరాజ్. మదనపల్లి కొత్త తండా సర్పంచ్ నీలం మోహన్ నాయక్. పెద్ద షాపూర్ తండా సర్పంచ్ రవీ నాయక్. అల్లికలు తండా సర్పంచ్ రవీందర్ నాయక్ . పెద్ద తోపురా సర్పంచ్ సుమలత. ముచ్చింతల సర్పంచ్ కత్తుల సుభాష్ తదితరులు పాల్గొన్నారు.






## 23 నుండి 25 వరకు శ్రీ అయ్యప్ప స్వామి మహా కుంభాభిషేకం

### హాజరుకానున్న మధబి నవోదండ విద్యా శంకర భారతి మహా స్వామి

**శంషాబాద్. ఫిబ్రవరి 21. నేషనలిస్ట్ వాయిస్.**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శంషాబాద్ సర్కిల్ లో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈనెల 23వ తేదీ నుండి 25వ తేదీ వరకు శ్రీ అయ్యప్ప స్వామి మహా కుంభాభిషేకం నిర్వహిస్తున్నట్లు బుక్క కిట్టు గురుస్వామి తెలిపారు. 22వ తేదీ సోమవారం శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి. శ్రీ విఘ్నేశ్వర స్వామి. శ్రీ సుబ్రహ్మణ్యస్వామి పరివార పూజలు శంషాబాద్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 25వ తేదీ మధబినవోదండ దండ విద్యా శంకర భారతి మహాస్వామి అనుగ్రహ భాసనం అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఉంటుందని తెలిపారు. స్వామి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కిట్టు గురుస్వామి కోరారు.

## ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబును కలిసిన దండు ఇస్తారి

**శంషాబాద్. ఫిబ్రవరి 21. నేషనలిస్ట్ వాయిస్.**

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ చీఫ్ గా బాధ్యతలు స్వీకరించిన ( ఐపిఎస్ ) సుధీర్ బాబును శంషాబాద్ మండల సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షుడు దండు ఇస్తారి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు . సమర్థవంతమైన పోలీసు అధికారిగా పేరు గడించిన సుధీర్ బాబును రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఫ్యూచర్ సిటీకి మొదటి పోలీస్ కమిషనర్ గా సుధీర్ బాబును నియమించడం పట్ల దండు సంతోషం వ్యక్తం చేశారు. నీతి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా ఉన్న ఆయన హయాంలో ఫ్యూచర్ సిటీ శాంతి భద్రతలతో విలసిల్లుతూ ప్రతిహతంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటూ ఆయనకు శాలువాతో సన్మానించినట్లు తెలిపారు.



## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**నేషనలిస్ట్ వాయిస్-చండూరు మండలం ఫిబ్రవరి 21**

నల్గొండ జిల్లా చండూరు మండలం కొండాపురం యం.పి,యు.పి.ఎస్ లో స్వపరిపాలన దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది.కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూతం ముత్యాలు అధ్యక్షతన, ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి వి. సుధాకర్ రెడ్డి,గ్రామ సర్పంచ్ గిరి కరుణాకర్ గౌడ్,ఉప సర్పంచ్ గడ్డం యాదయ్య పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులైన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా వివిధ అధికార హోదాలలో అలరించారు.హెడ్మాస్టర్ గా అలేఖ్య,ఎం ఈ ఓ గా పల్లవి ఎంపిడిఓ గా విక్రమ్,ఆర్డిఓ గా శివతేజ్,డి ఈ ఓ గా నిదీష జిల్లా కలెక్టర్గా మను శ్రీ మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే గా భార్గవి, వివిధ హోదాలో ఉపాధ్యాయులు గా రాణించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ భద్రయ్య, వి. భగవంతు రెడ్డి, జే. పావని, డి అరుణ,ఎమ్.సునీత, ఎ.ఎ.పి.సి.చైర్మన్ యాదమ్మ విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ప్రభుత్వ స్థలం కబ్జా కాదు గ్రామస్తుల కోసం గుడి నిర్మిస్తున్నాం

**శంషాబాద్. ఫిబ్రవరి 21. నేషనలిస్ట్ వాయిస్**

శంషాబాద్ మండలంలోని పెద్ద తూప్రా గ్రామంలో ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేస్తున్నట్లు వచ్చిన ఆరోపణలలో ఏమాత్రం వాస్తవం లేదని గ్రామస్తులు తెలిపారు. హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి నుండి పెద్దతూప్రా మీదుగా అమీర్పేట్ వెళ్లే దారిలో రోడ్డు పక్కన ఉన్న ప్రభుత్వ భూమిలో గ్రామస్తులు అందరి సహకారంతో అందరి ఆమోదంతో అమ్మవారి దేవాలయాన్ని నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇక్కడ దేవాలయం నిర్మించడానికి గతంలో ఉన్న సర్పంచ్ అనుమతి కూడా ఇచ్చారని వారు వివరించారు. గ్రామంలో ప్రస్తుతం ఉన్న రామాలయం శివాలయం కూడా ప్రభుత్వ భూములు నిర్మించినదేనని దాని సమీపంలో ఉన్న భూమిలో గ్రామస్తులు అందరికీ ఉపయోగపడే విధంగా అమ్మవారి ఆలయాన్ని నిర్మించాలని గత కొన్ని సంవత్సరాల క్రితం గ్రామస్తులు నిర్ణయించారని వివరించారు. దానికి అనుగుణంగానే ఇటీవల గ్రామస్తులందరూ కలిసి బ్రాహ్మణులచే పూజలు చేయించి శాస్త్రోక్తంగా శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. దీనిపై గిట్టని వారు కొందరు కావాలని ప్రభుత్వ భూమి కబ్జా చేస్తున్నట్లు ఆ పక్కనే మరికొందరు డబ్బాలు ఏర్పాటు చేస్తున్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . ఇది ఏ ఒక్కరి కోసం నిర్మిస్తున్నది కాదని గ్రామస్తులందరికీ అందుబాటులో ఉండే విధంగా నిర్మిస్తున్నా అమ్మవారి దేవాలయం అని వివరించారు. దీనిపై ఎవరికైనా అభ్యంతరం ఉంటే గ్రామసభలో చర్చించాలని కోరారు. పవిత్రమైన దేవాలయ నిర్మాణానికి రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించాలని కోరారు.



## విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాయాలి

### సోషల్ వెల్ఫేర్ కార్యదర్శి కృష్ణ ఆదిత్య

**కోరుట్ల, నేషనలిస్ట్ వాయిస్**




తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సోషల్ వెల్ ఫేర్ రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 22వ తేదీన టీజీ సెట్ 2026ప్రవేశ పరీక్ష రాసే 1,82,061మంది విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆత్మ విశ్వాసంతో ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాయాలని గురుకులాలు అంటేనే సరస్వతి నిలయాలుగా క్రమశిక్షణకు మారు పేరుగా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి మరియు వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ ముందుకు సాగుతున్నాయని విద్యార్థులు పరీక్షల్లో తమ ప్రతిభా పాఠవాలను ప్రదర్శించి ఉన్నత శిఖరాలను అధిరోహించి గురుకులాల ఖ్యాతిని నిలబెట్టాలని అకాంక్షిస్తూ ౨+ూఔ=జు×ూ కార్యదర్శి ఎస్ కృష్ణ ఆదిత్య విద్యార్థులకు, తల్లి దండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.

## తుళ్ళూరి ప్రకాష్ అధ్యక్షతన సమావేశం అశ్వాపురం

**(నేషనలిస్ట్ వాయిస్) ఫిబ్రవరి 21,పినపాక ప్రతినిధి.**

21/2/2026 న ఉదయం 10 గంటలకు అశ్వాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉప సర్పంచ్ శ్రీ తుళ్లూరు ప్రకాష్ అధ్యక్షతన వార్డు సభ్యుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది ఈ సమావేశంలో చర్చించిన అంశములు 1)తాగు నీరు గురించి 2) పారిశుద్ధ కార్యక్రమాల గురించి 3)విధి దీపాలు గురించి 4) రాబోయే వేసవి కాలంలో తాగునీరు గురించి మరియు పైప్ రిపేరుగురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శిదాసరి మల్లేశం వార్డు సభ్యులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు







# చండూరు ఉన్నత పాఠశాలలో

# 171 సైకిళ్ల పంపిణీ

## సి ఎస్ ఆర్ ద్వారా విద్యార్థులకు విశేష ప్రోత్సాహం

**నేషనలిస్ట్ వాయిస్‌చండూరు మండలం ఫిబ్రవరి 21**

నల్గొండ జిల్లా చండూరు ఉన్నత పాఠశాలలో విద్యార్థుల విద్యాభ్యాసానికి తోడ్పడేలా,సామాజిక బాధ్యతకు చక్కటి ఉదాహరణగా నిలిచే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.21 ఫిబ్రవరి 2026, శనివారం రోజున చండూరు ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 171 సైకిళ్లను బహుమతిగా అందించే కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.ఈ కార్యక్రమాన్ని కెనరా రోబెకో మ్యూచువల్ ఫండ్ సంస్థ తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ( సి ఎస్ ఆర్ ) కార్యక్రమం ద్వారా నిర్వహించింది.గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల విద్యాభివృద్ధి,రాకపోకల సౌలభ్యం లక్ష్యంగా చేపట్టిన ఈ సి ఎస్ ఆర్ కార్యక్రమంలో భాగంగా సైకిళ్లను పంపిణీ చేయడం ద్వారా సంస్థ విద్యారంగానికి తమ వంతు సహకారం అందించింది.ఈ కార్యక్రమానికి ప్రధాన సమన్వయకర్తగా వ్యవహరించిన పాఠశాల 1996- 97 పూర్వ విద్యార్థి, గుండ్రేపల్లి వాస్తవ్యులు, మారం గోపాల్ రెడ్డి.ప్రస్తుతం ఆయన కెనరా రొబెకో మ్యూచ్వల్ ఫండ్ తెలంగాణ జోనల్ సేల్స్ హెడ్‌గా విధులు నిర్వహిస్తున్నారు.తన విద్యాభ్యాసం పొందిన పాఠశాల పట్ల కృతజ్ఞత భావంతో,విద్యార్థుల భవిష్యత్తు కోసం ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువచ్చి విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కెనరా రోబెకో ఏఎంసి ప్రతినిధి పి. శశిధర్ రాజు పాల్గొని మాట్లాడుతూ, సి ఎస్ ఆర్ కార్యక్రమాల ద్వారా విద్యారంగానికి సహకారం అందించడం సంస్థ యొక్క ప్రధాన లక్ష్యమని తెలిపారు.గ్రామీణ విద్యార్థుల అభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటి రెడ్డి మాట్లాడుతూ, సైకిళ్ల వలన విద్యార్థుల హాజరు మెరుగుపడటమే కాకుండా, సమయపాలన, స్వావలంబన, చదువుపై ఆసక్తి మరింత పెరుగుతుందని అన్నారు. పూర్వ విద్యార్థులు,కార్పొరేట్ సంస్థలు కలిసి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం పాఠశాల అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విజయలక్ష్మి, బి. సైదులు,మద్దోజు సుధీర్ బాబు,వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.విద్యార్థుల




జీవితాల్లో ఇలాంటి ప్రోత్సాహం కీలకమని వారు అభిప్రాయపడ్డారు. అలాగే పాఠశాల 199697 బ్యాచ్ పూర్వ విద్యార్థులు దోటి వెంకన్న,శ్రీనివాసాచారి, చంద్రశేఖర్ రెడ్డి, ప్రవీణ్ శర్మ, పాలకూర శ్రీను,విజయ్ కుమార్,నాగరాజు, రాంబాబు,గోపి కిషన్, అంజిబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ పాఠశాల అభివృద్ధికి సహకరించినందుకు ఆనందం వ్యక్తం చేశారు.భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని వారు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల నుంచి పాఠశాలకు వచ్చే విద్యార్థులకు ఈ సైకిళ్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఉపాధ్యాయులు తెలిపారు. ముఖ్యంగా బాలిక విద్యార్థులకు ఇది పెద్ద ప్రోత్సాహంగా నిలుస్తుందని పేర్కొన్నారు. సైకిళ్లు పొందిన విద్యార్థులు ఆనందోత్సాహాలతో దాతలకు,సంస్థ ప్రతినిధులకు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు,స్థానిక ప్రజలు, దాతలు,చండూరు ఉన్నత పాఠశాలతో అనుబంధం ఉన్న వారు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సమాజంలో విద్యాపట్ల ఉన్న సామాజిక బాధ్యతను మరింత బలపరిచే కార్యక్రమంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# వేసవిలో ఆరోగ్యంపై శ్రద్ధవహించాలి

## - ఆరోగ్యవైద్య సూపర్వేజర్ మార్తా

**దండేపల్లి పిబ్రవరి-21(నేషనలిస్ట్ వాయిస్)**

వేసవికాలం సమిపిస్తున్న తరుణంలో ఆరోగ్య సమస్య లు తలెత్త కుండా గ్రామాల్లో ముందస్తు చర్యలు సూచనలు స్థానిక ఏఎన్ఎం లు ఆశ కార్యకర్తలు ఇవ్వాలని ఆరోగ్య వైద్య సూపర్వేజ మార్తా అన్నారు శనివారం దండేపల్లి మండలం మ్యాదరిపేట అంగన్వాడీ కేంద్రంలో నిర్వహింస్తున్న వైద్య టీకాల శిబిరన్ని తనిఖీ చేసి రికార్డులు పరిశీలించి గ్రామా ఆరోగ్య పరిస్థితులను అడిగి చేలుసుకున్నారు ప్రజలు ఎటువంటి రోగాల భారిన పడకుండా ఆరోగ్య వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి సూచించారు ఈకార్యక్రమంలో ఏఎన్ యం సత్యవతి అంగన్వాడీ టీచర్ పుష్పలత ఆశకార్యకర్త పంచపూల ఆయా కరుణ పిల్లలు పాల్గొన్నారు



# వాబ్ కిచెన్ బిర్యాని సెంటర్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి

**మల్కాజిగిరి**

మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని వినాయక నగర్ లో వాబ్ కిచెన్ బిర్యాని సెంటర్ ను మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శ్రీకాంత్, రమేష్, శ్రీనివాస్, రాజు, నాయకులు బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ గుండా నిరంజన్, పిట్టల శ్రీనివాస్,సయ్యద్ యూసుఫ్ బాయ్,మబ్బు,పిట్టల నాగరాజు,యాదగిరి,సంతోష్ రాందాస్ ముదిరాజ్, శ్రీరామ్ యాదవ్, పివి సత్యనారాయణ,వైనాల ప్రవీణ్,పాండు రంగాచారి, గ్యార ప్రవీణ్, ప్రసాద్ యాదవ్, రాగం రాజు యాదవ్, ఆశ తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుండి చండూరు మార్కండేశ్వర స్వామి ఉత్సవాలు

**నేషనలిస్ట్ వాయిస్‌చండూరు మండలం ఫిబ్రవరి 21**

నల్గొండ జిల్లా చండూరు శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయములో ఉత్సవాలు (జాతర) ఆదివారం ఉదయం విఘ్నేశ్వర పూజ, స్వస్తివాచనము,అంకురార్పణ, మంటపారాధన,అగ్ని ప్రతిష్ట, ధ్వజారోహణలతో శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవాలు (జాతర) ప్రారంభం కానున్నాయి.50 జతల ఎద్దుల శకటములపై చేనేత మగ్గమును ఏర్పాటు చేసి,శ్రీ స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రములు నేసెదరు. ఈ సందర్భంగా ఊరేగింపు నిర్వహిస్తా.సాయంత్రం హోమము,బలిహరణ, భేరిపూజలు జరుగును. రాత్రి 8 గంటలకు ఎదుర్కోలు ఉత్సవము,దేవాలయము ముందు రకరకాల పూలతో, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించిన కళ్యాణ మండపంలో శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవము నిర్వహించబడును. 24 మంగళవారం గాయత్రీ యజ్ఞం,అన్న ప్రసాద వితరణ,25 బుధవారం కళ్యాణ మహోత్సవం,26 గురువారం అగ్నిగుండాలి నిర్వహిస్తారు.




# నూతన వధూవరులను ఆశీర్వధించిన మాజీ ఎంపీపీ వైస్ ఎంపీపీ

**దండేపల్లి పిబ్రవరి-21(నేషనలిస్ట్ వాయిస్)**

దండేపల్లి మండలకేంద్రనికి చెందిన నాయకుడు కొండూ శ్రీనివాస్ కుమారుడు కొండూ సాయి కుమార్ వివాహం శనివారం మండలంలోని ముత్యంపేట ఎల్ ఆర్ ఎస్ గార్డెన్ లో జరుగగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించిన మండల మాజీ ఎంపీపీ గడ్డం శ్రీనివాస్ మాజీ వైస్ ఎంపీపీ ఆకుల రాజేందర్ మరియు బోలిశెట్టి సురేష్ అనంతరం స్నేహితులతో కలిసి వివాహ బంతిభోజనంచేశారు



# సేవా బికాస్ ట్రస్ట్, రాజేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుంపుల గ్రామంలో రెండు రోజుల స్వయం ఉపాధి శిక్షణ

**పెద్దపల్లి నేషనలిస్ట్ వాయిస్‌ప్రతినిధి**

ఓదెల మండలంలోని గుంపుల గ్రామంలో ఫిబ్రవరి 17, 18 తేదీలలో వయోజనులను స్వయం ఉపాధి నైపుణ్యాల్లో మార్గనిర్దేశం చేయడానికి రెండు రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిక్షణ కార్యక్రమాన్ని సేవా బికాస్ పబ్లిక్ ట్రస్ట్ సహకారంతో రాజేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆరు వయోజన విద్య కేంద్రాల వయోజన విద్యలో పాల్గొంటున్న వృద్ధులు ఉచితంగా పాల్గొని వివిధ స్వయం ఉపాధి రంగాలలో ప్రాక్టికల్ శిక్షణ పొందారు. శిక్షణకు సేవా బికాస్ పబ్లిక్ ట్రస్ట్ ప్రతినిధి మట్టెడ ప్రవీణ్ కుమార్ నేతృత్వం వహించి, వయోజనులకు కెమికల్, హెర్బల్ మరియు ఎడిబుల్ ఉత్పత్తుల తయారీ విషయాల్లో మార్గదర్శనం చేశారు.శిక్షణలో ఫినాయిల్, డిటర్జెంట్ సర్ఫ్ తయారీ, పెయిన్ బామ్, వ్యాసలిన్ మల్టీపర్పస్ లిక్విడ్ సోప్, హెర్బల్ హెయిర్ ఆయిల్, హెర్బల్ షాంపూ, హెర్బల్ జీవధార, హెర్బల్ బాతింగ్ పౌడర్, పల్లి చిక్కి, నువ్వుల లడ్డు తయారీపై వివరమైన ప్రాక్టికల్ శిక్షణ అవెజ్ఞూఖతీ చేశారు. వయోజనులు స్వయంగా ఈ ఉత్పత్తులను తయారు చేసి, భవిష్యత్తులో వ్యాపారం చేసేందుకు ప్రేరణ పొందారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఫెసిలిటేటర్లు ఎర్రతేజ, ప్రకాష్, గ్రామ ముఖ్యులు పట్టి జాకబ్, బెజ్జల ప్రభాకర్, మరియు ఆరు గ్రామాల వయోజన విద్య టీచర్లు పాల్గొని రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న వయోజనులు ఎన్నో కొత్త విషయాలను నేర్చుకుని, స్వయం ఉపాధి సాధనకు కావాల్సిన చైతన్యాన్ని పొందారని వ్యక్తం చేశారు. వారు తమ జీవితంలో ఆర్థిక స్వావలంబన సాధించేందుకు ఈ శిక్షణ ఒక ముఖ్యమైన అవకాశంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం వయోజనులలో స్వయం ఉపాధి రంగాల్లో నైపుణ్యాలను పెంపొందించడం మాత్రమే కాకుండా, వారిలో ఆత్మవిశ్వాసాన్ని మరియు సృజనాత్మకతను పెంపొందించడానికి గల ప్రయోజనాలను కూడా అందించింది.




# పదవ తరగతిలో విద్యార్థిని విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించాలి

## - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**నేషనలిస్ట్ వాయిస్/ చిన్న శంకరంపేట 21 శనివారం**

చిన్న శంకరం పేట మండల పరిధిలోని సూరారం గ్రామంలో జెడ్పి హైస్కూల్లో నిర్వహిస్తున్న ,10వ తరగతి ప్రత్యేక తరగతుల గదులను , టాయిలెట్స్ లను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నాడు. సబ్జెక్టులను ఏ విధంగా చదవాలి .మంచి మార్కులు ఎలా స్కోర్ మెలుకువలో చెప్పారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో జిల్లాల్లో శాత శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థులు బట్టి పద్ధతికి స్వస్తి పలికి విషయాలను సామర్థ్యాన్ని పెంపొందించు కోవాలనుకున్నారు . తూచా తప్పకుండా తరగతులకు హాజరు కావాలన్నారు. విద్యార్థులు సెల్ఫోన్లకు, టీవీలకు, సోషల్ మీడియాకు, దూరంగా ఉండాలని తెలిపారు . ఇష్టంతో చదివి ఉన్నత స్థాయిలో ఉండాల అన్నారు .ఈ కార్యక్రమంలో. ప్రధాన ఉపాధ్యాయులు హెచ్ఎం సాయి రెడ్డి ,ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.






# వికలాంగులను ప్రేమించలేని వ్యక్తులు అసలైన వికలాంగులు

## వైకల్యం విజయానికి అడ్డంకి కాకూడదు - ఎమ్మెల్యేమేఘారెడ్డి

**"నేషనలిస్ట్ వాయిస్‌వనపర్తి జిల్లా ప్రతినిధి**

వికలాంగులుగా జన్మించడం తప్పు కాదని అలాంటి వారిని ప్రేమించలేని వ్యక్తులే అసలైన వికలాంగులని, ప్రతి ఒక్కరు వికలాంగుల పట్ల బాధ్యతాయుతంగా ఉండాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు శనివారం వనపర్తి జిల్లా వ్యాప్తంగా ఉన్న 30 మంది దివ్యాంగులకు స్కూటీల పంపిణీ కార్యక్రమం చేపట్టారు పాత మార్కెట్ యార్డ్ లో చేపట్టిన ఈ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ హాజరై వారికి స్కూటీలను అందజేశారు వైకల్యంతో ఎన్నో అవరోధాలను, కష్టాలను ఎదుర్కొంటూ జీవితాన్ని జయిస్తూ మనందరికీ స్ఫూర్తిని ఇస్తున్న దివ్యాంగులకు మనం కూడా చేయూతనిద్దాం.. వారిని గౌరవిద్దాం. అభిమానిద్దామని వారు సూచించారు దివ్యాంగులు వికలత్వ భావనతో ఉండరాదని ఆత్మస్థైర్యంతో, పట్టుదల, ప్రతిభతో రాణించాలని. దివ్యాంగులు తమ ప్రతిభతో వివిధ రంగాల్లో రాణించి ఎందరికో స్ఫూర్తిగా నిలవాలన్నారు దివ్యాంగుల్లో అమోఘ శక్తి దాగి ఉంటుందని, ఆ శక్తిని గుర్తించి ప్రోత్సహిస్తే వారు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారనీ చెప్పారు.వైకల్యం విజయానికి అడ్డంకి కాదు ప్రతిభ, ఆత్మవిశ్వాసం ముందుకు నడిపిస్తాయి అందరం కలుద్దాం అంగవైకల్యం ఉన్నవారికి అండగా నిలబడదామని ఎమ్మెల్యే సూచించారు కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పట్టణ కౌన్సిలర్లు దివ్యాంగుల శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దలు పాల్గొన్నారు



# స్వర్ణగిరిషుడికి ఘనంగా వసంతోత్సవ సేవ

అంగరంగ వైభవంగా శ్రీనివాసుడి నిత్య కళ్యాణ మహోత్సవం.

ఘనంగా తిరువీధి ఉత్సవ సేవ.

శోభాయమనంగా జల నారాయణుడికి నక్షత్ర హారతులు.

**నేషనలిస్ట్ వాయిస్‌యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 21**







తెలంగాణలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవ స్థానంలో శనివారం ఉదయం 7 గంటలకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి మనీ మాయ శోభిత స్వర్ణ భరణములతో పరిమళ భరిత పుష్పమాలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ అష్ట లక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పంచామృతాలు అనగా పసుపు సుగంధ ద్రవ్యాలతో వసంతోత్సవ సేవను నయనానం దకరంగా నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చక స్వాములు కర్పూర మంగళ హారతులను సమర్పించారు. ఉదయం 10:30కు శ్రీవారికి పట్టుపితంరాలు ధరింపజేసి సుగంధ భరిత పుష్పమాలతో అలంకరించి నిత్య కళ్యాణం మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యుల దివ్య కరములచే అంగరంగ వైభవంగా నిర్వహించగా భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. స్వామివారి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా,నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు నేటి సాయంత్రం ఆలయ తిరుమల వీధులలో స్వర్ణగిరీష్యుని ఊరేగించగా స్వర్ణగిరి మాడవీధులు గోవింద నామాలతో మారు మోగాయి. శనివారం సందర్భంగా ఆలయానికే ఆకర్షణీయంగా నిలిచిన జల నారాయణస్వామి వారికి నక్షత్ర మంగళ హారతులను ఆలయ అర్చక స్వాములు సమర్పించారు. ఈరోజు శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు , చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# ప్రాథమికోన్నత పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

**సుల్తానాబాద్, ఫిబ్రవరి-21 నేషనలిస్ట్ వాయిస్**





సుల్తానాబాద్ మండలం ఐతరాజ్ పల్లి ప్రాథమికోన్నత పాఠశాల లో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఇందులో భాగంగా డెబ్భైరకాల వంటకాలను చేసి, వాటిని చిట్టీలలో రాసి లాటరీ తీసి ఉపాధ్యాయులు విద్యార్థులు ఎవరికి ఏ వంటకం వస్తే వాళ్ళు ఆ వంటకం ను ఇంటివద్ద తయారు చేసుకొని రావడం జరిగింది. సేమ్యా ఉక్మా , పూరి, ఉక్మా, గులాబ్ జామ్, పునుగులు, నువ్వుల లడ్డు, సిరా, ఆలూ బజ్జీ, సొరకాయ గారెలు, పరమాన్నం,అటుకులు, పాప్ కార్న్, కంద గడ్డ, పల్లీ పట్టీలు , బూరెలు , టమాటా రైస్ , సెనగలు , పుట్నాల లడ్డూ , చపాతీ, మిర్చి బజ్జీ, బీట్ రూట్ హల్వా, బొంది లడ్డూ, డాబాల్కా మీట, పాయసం, పులిహోర , మక్క గారెలు , డ్రై ఫ్రూట్ లడ్డూ , గుడాలు, బెల్లన్నం, మినుప వడలు , బొండా , సగ్గు బియ్యం పాయసం , పకోడీ, స్వీట్ కార్న్, బాదుషా, చేగోడీలు, ప్యాలాల లడ్డు, పాలక్ పకోడీ తదితర సంప్రదాయ వంటకాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్ పాల్గొని, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రపంచం లో ఏ జీవి కూడా ఆహారం తీసుకోకుండా జీవించలేదని, అందుకే అన్నం పర బ్రహ్మ స్వరూపం అని, పెద్దలు అంటే ఆహారం అనేది సాక్షాత్తూ పరబ్రహ్మ యొక్క రూపం అని అర్థం అన్నం బ్రహ్మేతి వ్యజానాత్" అని కూడా చెప్పబడింది అంటే "ఆహారమే బ్రహ్మ" అని అర్థం మన ఉపనిషత్తుల్లో ఆహారానికి అంతటి ప్రాధాన్యత ఇవ్వబడిందన్నారు. ఫుడ్ ఫెస్టివల్ యొక్క ముఖ్య ఉద్దేశం ఏమిటి అంటే నేటి సమాజంలో పిల్లలు ఆరోగ్యంగా ఉండడానికి ఏ విధమైన ఆహార పదార్థాలను తయారు చేసుకోవాలని, జంక్ ఫుడ్ వలన జరిగేటువంటి అనర్థాలను వివరించడం దీని ఉద్దేశం అని అన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలియజేశారు. మన పాఠశాల జిల్లాలో ఐదవ స్థానం లో ఉండడం గొప్ప విషయం అని, రానున్న రోజుల్లో మొదటి స్థానం లో నిలపడానికి ఉపాధ్యాయులకు తన సహకారం తప్పక ఉంటది అని అందుకు తల్లిదండ్రులు కూడా సహకరించాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు తాము తయారు చేసుకొని వచ్చిన వంటకాలను ప్రదర్శించారు.అనంతరం సర్పంచ్ దంపతులు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు , విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి రజని, అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి మధుసూదన్ రెడ్డి , అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ దండవేణి స్వప్న , ఉపాధ్యాయులు డి రవీందర్, ఎన్ శ్రీలత , ఎం వెంకటస్వామి , టి తిరుపతి రావు , అంగన్ వాడి ఉపాధ్యాయులు డి శ్రీలత , ప్రీ ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయురాలు కె అనూష తల్లిదండ్రులు , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

# రామన్నపేటలో ప్రైవేటు ఏజెన్సీ షాపులలో కల్తీ యూరియాని కట్టడి చేయాలి

రైతులకు యూరియాను యాప్ ద్వారా కాకుండా వ్యవసాయ సహకార సంఘం ద్వారానే ఇవ్వాలి

ఎర్ర రమేష్ గౌడ్ సిపిఐ జిల్లా నాయకులు

**నేషనలిస్ట్ వాయిస్‌రామన్నపేట మండలం ఫిబ్రవరి 21**



ప్రభుత్వం యాప్ ద్వారా యూరియాని బుక్ చేసుకోవాలనే నిబంధన పెట్టడం ద్వారా , రైతులకు యూరియా లేటుగా అందడం మూలంగా యాప్ లో బుక్ చేసి ప్రైవేట్ ఏజెన్సీలలో తీసుకోవడం వల్ల ప్రైవేట్ ఏజెన్సీ వారు ఏ యూరియా అమ్ముతున్నారో తెలుసుకోలేని పరిస్థితిలో ఉన్నారు, అటు పంటకు యూరియా వేసే టైం అయిపోతుందని ఎక్కడ దొరికితే అక్కడ తీసుకొని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. వ్యవసాయ అధికారులు రైతులకు సకాలంలో యూరియాని యాప్ ద్వారా కాకుండా అగ్రికల్చర్ సహకార సంఘం ద్వారానే నేరుగా ఇవ్వాలని ఎర్ర రమేష్ డిమాండ్ చేశారు. యూరియా సప్లై చేసే ప్రైవేట్ ఏజెన్సీలని ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని వ్యవసాయ అధికారులను కోరారు.

# ఉద్యమకారుల గుర్తింపుకై సబ్ కమిటీ ఏర్పాటు చేయనున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు

## బొడ్డుపల్లి లింగయ్య తెలంగాణ ఉద్యమకారులు

**నేషనలిస్ట్ వాయిస్‌రామన్నపేట మండలం ఫిబ్రవరి 21**



తెలంగాణ ఉద్యమకారులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించేందుకు నెల రోజుల్లో సబ్‌కమిటీ ఏర్పాటు చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ ఉద్యమ నాయకుడు బొడ్డుపల్లి లింగయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ అమలు దిశగా చర్యలు ప్రారంభించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్లకు కూడా కృతజ్ఞతలు తెలియజేశారు. గత ప్రభుత్వం ఉద్యమ కారులను పట్టించుకోలేదని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వారి సేవలను గుర్తించి ఇండ్లు, ఇండ్ల స్థలాలు, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. రామన్నపేటలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉద్యమకారుల ఆత్మగౌరవాన్ని కాపాడే నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు

# పెళ్ళి ఆహ్వాన పత్రిక అందజేత

**నేషనలిస్ట్ వాయిస్‌రామన్నపేట మండలం ఫిబ్రవరి 21**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎడ్ల నరేందర్ రెడ్డి సోదరి అనూష వివాహం ఈనెల 25 తేదీన హయత్ నగర్ లోని వి.ఆర్.సి కన్వెన్షన్ హాల్లో వివాహం జరుగనుండగా ఆహ్వాన పత్రికను ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్ రెడ్డికి మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డితో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.



# వరంగల్ ఉమ్మడి జిల్లాలో వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటో తు. హుస్సేన్ నాయక్

**వరంగల్ నేషనలిస్ట్ వాయిస్‌జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21.**

వరంగల్ ఉమ్మడి జిల్లాలో పలు కార్యక్రమాలకు హాజరైనజాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్. వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు గంట.రవికుమార్.కు చెందిన సత్యం కంప్యూటర్స్ నూతన కార్యాలయాప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హంటర్ రోడ్డులో గల అలకానంద ఫంక్షన్ హాల్ లో మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ.వన్నాల.శ్రీరాములు సతీమణి వన్నాలవిజయ సంవత్సరికం కార్యక్రమానికి హాజరై నివాళులు అర్పించారు. హనుమకొండ జిల్లాహసన్ పర్తి సాయిని గార్డెన్ యందు డి.ఎస్.పి సదయ్య. కూతురు వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాలలో ఎన్ సి ఎస్సి కమిషన్ సభ్యులు వడ్డేపల్లి . రామచందర్. మాజీ ఎమ్మెల్యేఎం .ధర్మారావు. ఎర్రబెల్లి ప్రదీప్ రావు. ఉమ్మడి వరంగల్ జిల్లా బిజెపిమాజీ అధ్యక్షుడు. ఎడ్ల అశోక్ రెడ్డి. బిజెపి.వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు






# కాల్వ శ్రీరాంపూర్లో నీటి వనరుల అభివృద్ధి పనులు వేగవంతం

**పెద్దపల్లి జిల్లా, ఫిబ్రవరి 21 (నేషనలిస్ట్ వాయిస్‌ప్రతినిధి):**




కాల్వ శ్రీరాంపూర్ మండలంలో నీటి వనరుల అభివృద్ధి మరియు సంరక్షణకు చేపట్టిన చర్యలు వేగవంతంగా కొనసాగుతున్నాయి. మండల తహసీల్దార్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో నీటి పారుదల సదుపాయాలను బలోపేతం చేయడానికి ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా తల్లూరు సహా మొత్తం 17 గ్రామాల్లో జలవనరుల సంఘాలు ఏర్పాటు చేసి, బావులు మరియు చెరువుల అభివృద్ధి పనులు చేపట్టారు. మొత్తం 4,719 బావులు, 121 చెరువులు కలిపి 4,840 అభివృద్ధి పనులను లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటికే 4,740 పనులు పూర్తయ్యాయి. మిగిలిన 100 చెరువులు మరియు కొండ ప్రాంతాల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి, అన్ని గ్రామాల్లో నీటి లభ్యతను మెరుగుపరచాలని అధికారులు తెలిపారు. ఈ చర్యలతో భూగర్భ జలాల మట్టం పెరిగి, సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.



# దోమల నివారణ చర్యలు చేపట్టి మున్సిపాలిటీ నూతన పాలకవర్గం

**నేషనలిస్ట్ వాయిస్‌చండూరు మండలం ఫిబ్రవరి 21**

నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీలో దోమల బెడదను అరికట్టేందుకు, అన్ని వార్డులలో దోమల మందు పిచికారి చేయుటకు నిర్ణయించినట్టు నూతన మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు,మున్సిపల్ సిబ్బంది శనివారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ అన్ని వార్డులలో ప్రజలు మురుగు కాలువలను సక్రమంగా వినియోగించుకోవాలని,ఖాళీ స్థలాలలో పిచ్చి మొక్కలు పెరగకుండా జాగ్రత్త తీసుకోవాలని,చెత్త పేరుకుపోకుండా చూసుకోవాలని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత దోమల నివారణకు దోహదపడుతుందని అన్నారు.ప్రజలు గృహాలలో ఉన్న నీటి నిల్వలను,పూల కుండీలు,నీటి పాత్రలు, చెట్ల ఆకులు,కిటికీల సన్ షేడ్ లు, కూలర్లలో నిల్వ ఉన్న నీళ్లు తీసి వేయడంతో నిత్యం శుభ్రంగా ఉంచాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోడి సుష్మ వెంకన్న,తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, జెల్లా ధనమ్మ శ్రీనివాసులు, సాయిరాం,అరవింద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# యూరియా కి యాప్ ను తక్షణమే తొలగించాలి కొమ్ము గణేష్

**నేషనలిస్ట్ వాయిస్-చందూరు మండలం ఫిబ్రవరి 21**




రబీ సీజన్లో వరి సాగు చేసే రైతుల యూరియా కోసం చాలా కష్టాలు పడుతున్నారని సామాజిక ఉద్యమకారుడు కొమ్ము గణేష్ వ్యాఖ్యానించాడు. యూరియా కోసం యాప్ తెచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను కష్టాల్లోకి పడవేసింది యూరియా బస్తా బుక్ చేయాలంటే మూడు సార్లు ఓటిపి లు ఎంటర్ చేయాల్సి వస్తుంది దీని వల్ల చదువురాని రైతులు చాలా కష్టాలు పడుతున్నారు,ఆధార్ కు ఫోన్ నెంబర్ లింక్ పట్టా పాస్ బుక్ కు ఆధార్ కార్డు లింక్ ఇలా చాలా పెద్ద తంతంగా ఉన్నది ఫోన్ నెంబర్ లింక్ లెక్కపోతే ఏ ఈ ఓ ల చుట్టూ తిరగాల్సివస్తుంది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం యూరియాకు యాప్ పెట్టి రైతులను చాలా ఇబ్బంది పెడుతుంది,యూరియాకి యాప్ పెట్టడం కాంగ్రెస్ అసమర్థత పాలనకు నిదర్శనం అని,రైతుకు అవసరమయ్యే ఎరువులకు యాప్ పెట్టడం అనేది దుర్మార్గమైన చర్య అని సామాజిక ఉద్యమకారుడు కొమ్ము గణేష్ అన్నాడు.ఈ యాప్ లో బుక్ చేసుకోవడం తెలియక రైతులు అవస్తలు పడుతున్నారు. రైతులకు అవసరమయ్యే ఎరువులను యాప్ తో సంబంధం లేకుండా అందుబాటులో ఉంచాలని , ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు.

# ఘనంగా షిర్డీ సాయి బాబా దేవాలయంలో 24వ వార్షికోత్సవ వేడుకలు

**నేషనలిస్ట్ వాయిస్-యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 21**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం లోని బండసోమరం గ్రామంలోని శిరిడి సాయి బాబా దేవాలయంలో 24 వ, వార్షికోత్సవాన్ని వేడుకలు ట్రస్ట్ అధ్యక్షులు రావి శ్రీహిత రాజేందర్ రెడ్డి,ట్రస్ట్ సెక్రటరీ గుండేటి హరిబాబు,దీపిక శ్రీనివాస్ రెడ్డి,సుమంతి నరసింహారెడ్డి,కాటిక అనుజరాణి జంగయ్యల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.శనివారం ఉదయం 6 గంటల 30 నిమిషాలకు పతావిష్కరణ. 7 గంటలకు గణపతి హెమం. 8 గంటలకు ధుని పూజా, 8 గంటల 30 నిమిషాలకు బాబాకి ప్రత్యేక అభిషేకాలు, మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం హారతి 12 గంటల 30 నిమిషాలకు సాయి తీర్థప్రసాద వితరణ మరియు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రావి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో గత 24 సంవత్సరాలుగా అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులు,గ్రామపుర ప్రముఖులు పలువురు మాట్లాడుతూ హై,ఈ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణకు జరగడానికి సహకరించిన గ్రామస్తులకు పాలకవర్గానికి మరియు దాతలకు,సాయిబాబా భక్తులకు,పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండ సోమారం గ్రామ సర్పంచ్ కాటిక కాటిక జంగయ్య,ఉప సర్పంచ్ నల్లమాసు రాజు, సురపంగా స్వామి, సురుపంగా మైసమ్మ,నల్ల మాసు భాను,ఎర్రం శ్రావణి బిక్షపతి,కొల్తూరి బాలరాజు , మజ్జిగ సంతోష,ఏమల్ల లావణ్య గ్రామశాఖ అధ్యక్షుడు నల్ల మాసం అశోక్ గౌడ్,పెద్దలు బురుగు లక్ష్మారెడ్డి,భగవంతు రెడ్డి , శంకర్ రెడ్డి,భాస్కర్ , నరసింహ,సింగిల్ విండో మాజీ చైర్మన్ బల్గూరి మధుసూదన్ రెడ్డి , చందుపట్ల గ్రామ సర్పంచ్ కంకర్ల లక్ష్మీ కిష్టయ్య,మాజీ సర్పంచ్ చిన్నం పాండు బండ సోమవారం గ్రామస్తులు, సాయి బాబా భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# విశ్వేశ్వరస్వామి ఆలయ 9వ వార్షికోత్సవం 28న

**పెద్దపల్లి జిల్లా, నేషనలిస్ట్ వాయిస్‌ప్రతినిధి**





పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మల్యాల గ్రామంలో ఉన్న శ్రీ విశ్వేశ్వరస్వామి ఆలయం (శివాలయం) 9వ వార్షికోత్సవాన్ని ఫిబ్రవరి 28, 2026 శనివారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ తెలిపింది.సుమారు వంద సంవత్సరాల క్రితం తాటికొండ ఓంకారి వారి కుమారుడు తాటికొండ చంద్రమౌళికౌసల్య దంపతులు నిర్మించిన ఈ శివాలయం కాలక్రమేణా శిథిలావస్థకు చేరుకుంది. అనంతరం వారి కుమార్తెఅల్లుడు ఆకెనపల్లి ప్రభావతిభగవంతయ్య కుటుంబ సభ్యుల సహకారంతో, ఆకెనపల్లి చంద్రశేఖర్‌ప్రిజ దంపతులు మల్యాల గ్రామ వాసులైన లంక సదయ్య, జక్కే రవిందర్ ప్రోత్సాహంతో ఆలయాన్ని పునర్నిర్మించారు. పునర్నిర్మాణం పూర్తై 9 సంవత్సరాలు పూర్తి కావడంతో వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.ఉదయం 7 గంటల నుండి సుప్రభాత సేవ, రుద్రాభిషేకం, ప్రత్యేక అర్చనలు జరుగుతాయి. ఉదయం 11 గంటలకు శివపార్వతుల కళ్యాణం నిర్వహించబడుతుంది. అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుంది. కళ్యాణంలో పాల్గొనే దంపతులు రూ. 3116 చెల్లించాల్సి ఉంటుంది.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ కోరింది. అలాగే ఆలయ అభివృద్ధి, పూజలు మరియు ఇతర ఖర్చుల కోసం విరాళాలు ఇవ్వదలచిన దాతలు నగదు, బియ్యం లేదా ఇతర వస్తువులను ఆలయ కమిటీకి అందించి పేరు నమోదు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు:చైర్మన్ కాసర్ల మల్లారెడ్డివైస్ చైర్మన్ బసవత్తుల జ్ఞానేంద్రాచారికోశాధికారి ఉప్పుల రమేష్శ్రీ విశ్వేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ (శివాలయం)గ్రామం: మల్యాలమండలం: కాల్వ శ్రీరాంపూర్జిల్లా: పెద్దపల్లిసంప్రదించవలసిన ఫోన్ నంబర్లు: 9989126225, 9701909285, 9908717173,

# విశ్వభారతి లా కాలేజీలో ఘనంగా స్నాతకోత్సవం

**పటాన్ చెరు/ నేషనలిస్ట్ వాయిస్**

సంగారెడ్డి జిల్లా: పటాన్‌చెరు నియోజకవర్గంలో వైభవోత్సవంపటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని విశ్వభారతి కాలేజ్ ఆఫ్ లా ప్రాంగణంలో శనివారం అత్యంత వైభవంగా గ్రాడ్యుయేషన్ సెరిమనీ (స్నాతకోత్సవం) జరిగింది. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న ఈ కళాశాలలో విద్యార్థుల ప్రతిభా పూల్చిన సందర్భంగా ఈ ఘన కార్యక్రమం నిర్వహించారు.

**ఉస్మానియా లా కాలేజీ డీన్ ప్రధాన అతిథిప్రొఫెసర్ డాక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు**

(డీన్, లా ఫ్యాకల్టీ & హెడ్, ఉస్మానియా యూనివర్సిటీ లా కాలేజీ, డైరెక్టర్, లీగల్ సెల్, ఓయూ) ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. ప్రొఫెసర్ డాక్టర్ బి. విజయలక్ష్మి కన్వీనర్‌గా వ్యవహరించారు. విద్యార్థులు తమ డిగ్రీ పట్టాలను అందుకున్నారు. విద్యా రంగంలో విశేష ప్రతిభ చూపినవారికి స్మారక బంగారు, వెండి పతకాలు అతిథుల చేతుల మీదుగా బిగించారు.

**న్యాయవాదుల్లో నైతిక విలువలు పాటించాలి: విజయలక్ష్మి**

ఈ సందర్భంగా ప్రొఫెసర్ డాక్టర్ బి. విజయలక్ష్మి మాట్లాడుతూ, న్యాయవాద వృత్తిలో నైతిక విలువలను, సమాజం పట్ల బాధ్యతలను ఎలా పాటించాలో విద్యార్థులకు వివరించారు. "న్యాయం కాపాడటం మాత్రమే కాకుండా, సమాజంలో న్యాయబద్ధతను ప్రోత్సహించాలి" అని ఆమె సూచించారు.కళాశాల ప్రిన్సిపల్, విద్యార్థుల పాల్గొన్నారువిశ్వభారతి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భవాని, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడంతో అందరూ సంతోషంగా మునిగిపోయారు.







# మున్సిపాలిటీ ఎన్నికల్లో నైతిక విజయం బిజెపి దే

## బిజెపి జిల్లా అధ్యక్షుడు దుప్పల్లి నారాయణ

**నేషనలిస్ట్ వాయిస్-వనపర్తి జిల్లా ప్రతినిధి**

పత్రికేయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ తాజాగా జరిగిన వనపర్తి మున్సిపల్ ఎన్నికలలో పట్టణ ఓటర్లు భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను 33 వార్డులలో ఆశీర్వదించి పెద్ద ఎత్తున కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయడం జరిగిందని ఓటరు మహాశయులకు జిల్లా పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు 31 వార్డులకే పరిమితమయ్యాయని బిజెపి మాత్రం 33 వార్డులలో పోటీ చేసిందని 17 వ వార్డులో డి. నిర్మల నారాయణ 260 ఓట్ల మెజారిటీ 26 వార్డులో ఎం. విజయసాగర్ 34 ఓట్ల మెజార్టీతో గెలుపొందడం జరిగిందని పదో తేదీ సాయంత్రం వరకు బిజెపి అభ్యర్థులు దాదాపు 12 వార్డులలో గెలవబోతున్నారనే ఇంటలిజెన్స్ సమాచారంతో కాంగ్రెస్ పార్టీ తెల్లవారుజామున మూడు గంటల నుండి 5:30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేసి పెద్ద ఎత్తున డబ్బు పంపిణీ చేసిందని ఓటుకు 4000 నుండి 8000 వరకు పంపిణీ చేశారని కాంగ్రెస్ కౌన్సిలర్లు గెలవకపోతే వార్డులలో అభివృద్ధి జరగదని స్కీములన్ని నిలిపివేస్తారని ఓటర్లను బెదిరించి ఎక్కువ వార్డులో కాంగ్రెస్ పార్టీ గెలిచినా బిజెపి పార్టీదే నైతిక విజయం అని 4,13, 24, 28, 29 మరియు 32 వార్డులలో స్వల్ప తేడాతో బిజెపి కౌన్సిలర్లు ఓడారని ఓటమికి అధైర్య పడకుండా కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు అయ్యేవరకు నిరంతరం ప్రజల పక్షాన పోరాటం కొనసాగుతుందని కాంగ్రెస్ టిఆర్ఎస్ అసమ్మతి కౌన్సిలర్లు బిజెపి వైపు రావాలనుకుంటే బిజెపి పార్టీ తలుపులు తెరిచే ఉంచామని రాబోయే రెండు నెలల్లో వనపర్తి పట్టణం మరియు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున పార్టీలోకి చేరికలు జరగబోతున్నాయని 2029 శాసనసభ ఎన్నికల్లో బిజెపి గెలుపు లక్ష్యంగా పనిచేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. పాత్రికేయ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు 26వ వార్డు కౌన్సిలర్ ఎం. విజయసాగర్ ఎస్సీ మోర్చామాజీ జిల్లా అధ్యక్షులు ఆగపోగు కుమార్ తదితరులు పాల్గొన్నారు





# క్రమశిక్షణ,నిబద్ధతతో ప్రజల మన్నలను పొందేలా పని చేయాలి

**నేషనలిస్ట్ వాయిస్-జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21**

ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తు నిత్య జీవనంలో వాకింగ్, వ్యాయామం భాగం చేసుకోవాలి:అదనపు ఎస్పీ చంద్రయ్య. జిల్లా పోలీస్ కార్యాలయ అవరణలోని పరేడ్ మైదానంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్,సివిల్,హోమ్ గార్డ్ సిబ్బందికి వీక్లీ పరేడ్ నిర్వహించడం జరిగింది.పరేడ్ లో భాగంగా సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్స్ డ్రిల్, ఫుట్ డ్రిల్, లాఠీ డ్రిల్, ట్రాఫిక్ డ్రిల్ లను పరిశీలించిన అదనపు ఎస్పీ చంద్రయ్య.ఈ సందర్బంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూపోలీస్ అధికారులు, సిబ్బంది ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ప్రతిరోజు ఉదయాన్నే కనీసం ఒక అరగంట వ్యాయామం,నడక ఏదో ఒకటి చేయాలని,సాధ్యమైనంత వరకు బయట ఆహారం తినడం మానివేయాలన్నారు.రెగ్యులర్ గా హెల్త్ చెకప్ చేసుకోవాలని ఎస్పీ తెలిపారు.వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి క్రమశిక్షణ,యూనిటీగా ఉండడం, ఫిజికల్ ఫిట్నెస్ కి ఉపయోగపడుతుందన్నారు. క్రమశిక్షణతో డ్యూటీలు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందేలాగా పనిచేస్తూ పోలీస్ శాఖకి, జిల్లాకి మంచి పేరు తెచ్చేలాగా పని చేయాలని అన్నారు.సిబ్బందికి ఏదైనా సమస్య వుంటే ఎప్పుడైనా తనను కలుసుకొని తమ సమస్యను తెలియజేసుకోవచ్చని అన్నారు. ఈ పరేడ్ లో ఆర్.ఐ లు సి.ఐ లు కృష్ణ, మధుకర్,యాదగిరి, రమేష్,ఎస్.ఐ లు కిరణ్ కుమార్, సాయి కిరణ్, జునైద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మారెళ్ళపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

**(నేషనలిస్ట్ వాయిస్) ఫిబ్రవరి 21,పినపాక ప్రతినిధి**

అశ్వాపురం మండలంలోని మారెళ్ళపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను లిఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్వయంగా పరిశీలించారు. ప్రాజెక్ట్ పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకొని పనులు నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే రైతులకు సాగునీరు అందుబాటులోకి వచ్చి వ్యవసాయం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో...జుజు వెంకటేశ్వరావు, ణజు శ్రీనివాసరావు, ాజు సక్రూ నాయక్ , ఓరుగంటి రమేష్ బాబు, తుక్కాని మధుసూదన్ రెడ్డి, బూరెడ్డి వెంకటరెడ్డి, మట్టా వీరభద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# వివిధ ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయండి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు ఆదేశం.. - ప్రాజెక్టుల భూసేకరణ పై అధికారులతో సమీక్ష.

**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేసి త్వరగా పూర్తి పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. భూసేకరణ విషయంలో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఎక్కడ జాప్యం జరగకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. శనివారం సాయంత్రం కరీంనగర్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కరీంనగర్ హుజురాబాద్ ఆర్డీవోలు, భూసేకరణ, ఇరిగేషన్ అధికారులతో జిల్లాలోని వివిధ ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఇందిరమ్మ వరద కాలువ, మిడ్ మానేరు రిజర్వాయర్, మోతే ప్రాజెక్టు కెనాల్సు, గౌరవెల్లి రిజర్వాయర్ కెనాల్సు చొక్కా రావు ఎత్తిపోతల పథకం పనులు, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు అదనపు పనులకు సంబంధించి భూ సేకరణ ప్రక్రియపై పూర్తిస్థాయిలో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఆయా ప్రాజెక్టులకు సంబంధించిన పనుల పురోగతి భూ సేకరణ ఎంతవరకు పూర్తయింది.. అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ పనుల పురోగతి స్పీడ్ అప్ చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాజెక్టుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తున్నదని వాటి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. భూ సేకరణ ప్రక్రియ త్వరగా చేపట్టి ప్రాజెక్టుల పనులు సజావుగా సాగేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. భూసేకరణ విషయంలో జాప్యం ఎక్కడా జరగకుండా త్వరగా చర్యలు తీసుకొని ప్రక్రియను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఆయా ప్రాజెక్టులకు సంబంధించిన అదనపు పనులు కెనాల్సు నిర్మాణం వల్ల రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నదని ఆ దిశగా అధికారులు ప్రత్యేక చొరవ చూపాల్సిన అవసరం ఉందన్నారు. కొత్తపెల్లి మనోహరాబాద్



రైల్వే లైన్ నిర్మాణంలో భాగంగా భూసేకరణకు సంబంధించి 58 కోట్లు మంజూరు అయ్యాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మేరకు నిర్వాసితులకు త్వరగా చెక్కులు అందించే ఏర్పాట్లు చేపట్టాలని ఆర్డిఓ లు, అధికారులను ఆదేశించారు. తద్వారా కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్ పనులు ముందుకు సాగుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో భూసేకరణ విభాగం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్ ప్రకాష్, కరీంనగర్ ఆర్డిఓ కే మహేశ్వర్ హుజురాబాద్ ఆర్డిఓ రమేష్ బాబు ఇరిగేషన్ శాఖ ఈఈలు రఫిక్, సంతు ప్రకాష్, డిఈ ప్రశాంత్ తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ మార్కండేయ ఫార్మసీ (మెడికల్ షాప్ ) ప్రారంభోత్సవ

కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పురపాలక సంఘ అధ్యక్షురాలు శ్రీమతి జిందం కళ చక్రపాణి,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య పాల్గొన్నారు

**నేషనలిస్ట్ వాయిస్‌జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21**

ఈ సందర్భంగా పురపాలక సంఘ అధ్యక్షురాలు శ్రీమతి జిందం కళ చక్రపాణి మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణం లో ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండేవిధంగా శ్రీ మార్కండేయ ఫార్మసీని ఏర్పాటు చేసినందు ముందుగా శ్రీ మార్కండేయ ఫార్మసీ యాజమాన్యం వారికి ప్రత్యేక అభినందన తెలియజేస్తున్నాము అన్నారు...అదేవిధంగా అనీ జబ్బులకు సంబంధించిన మందులు ఎప్పటికీ ఎప్పుడూ స్టాక్ ఉండేలా చూసుకొని వినియోగదారుల మన్ననలు పొందుతూ సమాజం లో మంచి పేరు సాధించి భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాలలో శ్రీ మార్కండేయ ఫార్మసీ బ్రాంచ్ లను ఏర్పాటు చేసుకొని ఈ సంస్థ మరింత అభివృద్ధి చెందాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్ , కౌన్సిలర్ సభ్యులు గెంట్యాల శ్యామల శ్రీనివాస్ , బత్తుల రమేష్ , వేముల రాములు, బుర్ర నారాయణ గౌడ్ , దుడం శ్రీనివాస్ , వెంగల లక్ష్మీనర్సు , ఎలుక వెంకటేశం , మంచె శ్రీనివాస్ , రిక్కమల్ల సంపత్ బిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ జిందం చక్రపాణి , కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ చొప్పదండి ప్రకాష్ , బిజెపి టౌన్ ప్రెసిడెంట్ దుమాల శ్రీకాంత్ , పుర ప్రముఖులు మరియు ప్రజలు పాల్గొన్నారు.



# తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ క్రీడలకు పెద్దపీట!!

క్రీడలు అభివృద్ధి కోసం 760 కోట్లను కేటాయించిన ప్రభుత్వం!! ఉన్నత విద్యతోపాటు క్రీడల పై దృష్టి సారించాలి!!

క్రీడలతో అంతర్జాతీయ గుర్తింపు పొందవచ్చు!!

**బి“నేషనలిస్ట్ వాయిస్‌వనపర్తి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సర్కార్ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి కోసం రూ. 760 కోట్లను కేటాయించిందని, ఉన్నత విద్యతోపాటు అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డిపేర్కొన్నారు సీఎం కప్ రెండో ఎడిషన్ క్రీడా పోటీల్లో భాగంగా శనివారం వనపర్తి పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్న సెపక్తక్రా రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభితో కలిసి ఆయన ప్రారంభించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తికి ఒక ప్రత్యేకత ఉందని ఇదే పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో రాష్ట్ర ముఖ్యమంత్ర ఎనుముల రేవంత్ రెడ్డి ఆటలాడారని ఆయన తెలిపారువిద్యా ప్రతిగా పేరున వనపర్తి నేడు క్రీడలపర్తిగా మారుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు రాష్ట్ర ముఖ్యమంత్ర క్రీడల శాఖవాకిటి శ్రీహరిరాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్త కాపు శివసేన రెడ్డి , వనపర్తి కి చెందినవారవడం మన అదృష్టమని క్రీడల పరంగా ఎన్ని అవకాశాలున్న మనం వాటిని పూర్తిస్థాయిలో వినిగించుకునేలా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు తెలంగాణ రాష్ట్రం కంటే చిన్న చిన్న దేశాలే బంగారు పథకాలు సాధిస్తుంటే భారతదేశ వెనుకబడిపోతుందని అలాంటి దేశంలో తెలంగాణ రాష్ట్రం క్రీడల పరంగా ముందుండేలా చేసేందుకే ముఖ్యమంత్రి క్రీడల పై ప్రత్యేక దృష్టి సారించినట్లు వారు తెలిపారు విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు చేపట్టారని వసతి గృహాల్లో విద్యను అభ్యసించే విద్యార్థులకు మిస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలను పెంచుకోవడంతో పాటు సన్న బియ్యం పంపిణీ చేసేవారు ఆరోగ్యంగా ఉండేలా చర్యలు చర్యలు చేపడుతున్నామని తెలిపారు క్రీడలతో మానసికోలాసంతో పాటు దేశదారుడెం పెంపొందితోందని, ప్రతి ఒక్కరు క్రీడలపై దృష్టి సారించాలన్నారు గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని ఆటలు వాడే సమయంలో స్ఫూర్తిదాయకంగా ఉండాలని కక్షపూరితంగా ఉండకూడదని వారు సూచించారు కార్యక్రమంలో సెపక్తక్రా జిల్లా అధ్యక్షులు, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, కౌన్సిలర్లు, జిల్లా క్రీడా శాఖ అధికారులు, క్రీడాకారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు






# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ లపై కేసు నమోదు

**నేషనలిస్ట్ వాయిస్‌యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 21**

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల పరిధిలోని డి.రేపాక గ్రామ శివారులోని తెల్లవారుజామున మూసీ నది నుండి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నటువంటి డిరేపాక గ్రామానికి చెందిన 1.లోడంగి శ్రీకాంత్ ం/శీ దేవయ్య,వయస్సు 29 సంవత్సరాలు, 2.ముక్కముల మల్లేష్ ం/శీ లింగమల్లు,వయస్సు :25 సంవత్సరాలు, 3.కన్నా స్వామి ం/శీ గోపాల్, వయస్సు 30 సంవత్సరాలు అను వారి నుండి 3 ట్రాక్టర్లను అడ్డగూడూర్ ఎస్సై స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేశామని తెలిపారు.



# స్టాండ్ నుంచి అపహరించి రాయితో దాడిడ భర్త అరెస్ట్

**పెద్దపల్లి జిల్లా నేషనలిస్ట్ వాయిస్‌ప్రతినిధి**



పెద్దంపేట గ్రామానికి చెందిన ఓదెల మల్లయ్య (రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి), ప్రస్తుతం శ్రీరాంపూర్ గాంధీనగర్‌లో నివసిస్తున్నారు. ఆయన కుమార్తె నూనె పద్మ (45), ముదిరాజ్, 2010 సంవత్సరంలో పెద్దంపేట గ్రామానికి చెందిన నూనె వెంకటేశ్ (45), సింగరేణి ఉద్యోగి, ప్రస్తుతం రంగంపల్లి, పెద్దపల్లి నివాసితో వివాహం జరిగింది. వీరికి లాస్య (12), నవనీత్ కుమార్ (10) సంతానం.కొన్ని సంవత్సరాలుగా దంపతుల మధ్య మనస్పర్థలు రావడంతో వేర్వేరుగా ఉంటున్నారు. ఈ విషయమై పెద్దపల్లి మరియు మంచిర్యాల కోర్టుల్లో కేసులు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో వెంకటేశ్ రెండవ వివాహం చేసుకున్నాడు. 19-02-2026న పద్మ తన తండ్రితో కలిసి పెద్దపల్లి కోర్టుకు విడాకుల కేసు హాజరుకై వెళ్లింది. ఉదయం 11:30 గంటలకు కేసు ముగిసిన అనంతరం ఆమెను కోర్టు సమీప బస్ స్టాప్ వద్ద దింపి మల్లయ్య తన పనుల నిమిత్తం వెళ్లిపోయాడు. అదే రోజు సాయంత్రం 6 గంటల సమయంలో మల్లయ్య కుమార్తెకు ఫోన్ చేయగా ఆమె ఇబ్బందిగా మాట్లాడి, వెంటనే ఫోన్ స్విచ్ ఆఫ్ అయింది. ఆమె కోసం శ్రీరాంపూర్‌లో మరియు బంధువుల వద్ద విచారించినప్పటికీ సమాచారం లభించలేదు. 20-02-2026 సాయంత్రం రంగంపల్లిలో అల్లుడు వెంకటేశ్‌ను ప్రశ్నించగా, కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నందుకు ఆమెను తీసుకెళ్లి జాఫర్ ఖాన్ పేట శివారులోని మైసమ్మ గుడి వద్ద కొట్టి పడేశానని తెలిపినట్లు మల్లయ్య పేర్కొన్నాడు.వెంటనే బంధువులతో కలిసి అక్కడికి వెళ్లగా రాత్రి 9 గంటల సమయంలో మైసమ్మ గుడి సమీపంలో పద్మ తలకు, ఎడమ చేతికి గాయాలతో మూర్ఛపోయి పడి ఉన్నట్లు గుర్తించారు. ఆమెను ముందుగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, అనంతరం మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న పద్మ తెలిపిన వివరాల ప్రకారం, వెంకటేశ్ ఆమెను పెద్దపల్లి బస్ స్టాండ్ వద్ద బలవంతంగా తన బైక్‌పై ఎక్కించుకుని జాఫర్ ఖాన్ పేట శివారుకు తీసుకెళ్లి, మెయింటెనెన్స్ కేసులు వెనక్కి తీసుకోవాలని బెదిరించాడు. ఒప్పుకోక పోవడంతో చేతులతో కొట్టి నేలకూలద్రోసి, అక్కడ ఉన్న బండరాయిని తలపై వేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈ రోజు ఉదయం 8:30 గంటలకు మల్లయ్య ఫిర్యాదు మేరకు పెద్దపల్లి టౌన్ పోలీస్ స్టేషన్‌లో హత్యాయత్నం కేసు నమోదు చేశారు. అనంతరం మధ్యాహ్నం 3:45 గంటలకు రంగంపల్లిలోని నిందితుడి నివాసంలో వెంకటేశ్‌ను అరెస్ట్ చేసి, నేరానికి ఉపయోగించిన బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు రావలసిన పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి

**నేషనలిస్ట్ వాయిస్‌జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21**

ఫిబ్రవరి 23 సోమవారం రోజున జరిగే కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయండి బి.వై. నగర్ లోని కామ్రేడ్.. అమృత్ లాల్ శుక్ల కార్మిక భవన్ సిఐటియు జిల్లా కార్యాలయంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశంలో గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఫిబ్రవరి 23 సోమవారం రోజున కలెక్టరేట్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇట్టి ధర్నా కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది అందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి , గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ , కార్యదర్శి మల్యాల నరసయ్య , మల్లయ్య శ్రీనివాస్ , అంజయ్య , అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# గౌరిపల్లిలో రైతుకు సర్పంచ్ ఆర్థిక సహాయం

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 21 నేషనలిస్ట్ వాయిస్**

గౌరిపల్లి గ్రామానికి చెందిన (సంజయ్య, నర్సమ్మ)రైతు ఆవు అనారోగ్యంతో మృతి చెందడంతో, ఈ విషయం తెలుసుకున్న తలకొండపల్లి మండల పరిధిలోని గౌరిపల్లి గ్రామ సర్పంచ్ కేతావత్ కళ్యాణ్ నాయక్ స్పందించి మానవత్వాన్ని చాటుకున్నారు.రైతు పరిస్థితిని అర్థం చేసుకుని, ఆయన స్వయంగా రూ. 5,000/- నగదు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలో ఎవరికైనా ఇలాంటి కష్టాలు వచ్చినప్పుడు నా తరపున సహాయం అందించడానికి తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు.



# పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం

## ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం

## లబ్ధిదారుడికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్ అందజేత

## వెల్జాల్ కాంగ్రెస్ నాయకులు

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 21 నేషనలిస్ట్ వాయిస్**


తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన మల్లె కేడి సాయి నితిన్ తండ్రి పేరు బందులాల్ గారి కుమారుడు తన ఆరోగ్యం కోసం ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొంది హాస్పిటల్ బిల్ పేపర్లను ముఖ్యమంత్రి సహాయనిధి కోసం స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎం.ఏ. అజీజ్ గారికి ఇవ్వడం జరిగింది వారు స్థానిక శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డికి ఇవ్వడంతో ఈరోజు ఎమ్మెల్యే సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును లబ్ధిదారుడు మల్లె కేడి సాయి నితిన్ తండ్రి మల్లె కేడి బందులాల్ కి 21000-00 వేల రూపాయల చెక్కును స్థానిక కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మల్లె కేడి అంబాజీ, మాజీ ఉప సర్పంచ్ లు బి నర్సింలు, ఎం.ఏ. అజీజ్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్ తదితరులు కలిసి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు ఏ జగదీశ్వర్ రెడ్డి, డి .అంజిరెడ్డి, చింతకాయల లక్ష్మణ్, ఏ బాలయ్య గౌడ్, బొడ్డుపల్లి శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వధించిన నూతన మేయర్

**దండేపల్లి పిబ్రవరి-21(నేషనలిస్ట్ వాయిస్)**

దండేపల్లి మండలం తాళ్లపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్తె. లచ్చయ్య కూతురు "సమత" వివాహ వేడుకకు హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించిన మంచిర్యాల కార్పొరేషన్ నూతన మేయర్ దర్ని. మధుకర్, =ఊ=ా జిల్లా అద్యక్షుడు త్రిమూర్తి మరియు తాళ్లపేట, రాజుగూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు



# వార్డు మెంబర్ నుండే గ్రామ స్వరాజ్యసాధన

## - చింతగూడ జె పి 3వ వార్డు డైరెక్టర్ పెంద్రం రవీందర్

**జన్నారం 21 ఫిబ్రవరి (నేషనలిస్ట్ వాయిస్)**

గ్రామాలలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించడానికి గ్రామపంచాయతీ వార్డు మెంబర్ల నుండే ప్రారంభం అవుతుందని జన్నారం మండల పరిధిలోగల చింతగూడ గ్రామపంచాయతీ3వార్డు డైరెక్టర్ పెంద్రం రవీందర్ పేర్కొన్నారు. గత ఐదు రోజుల నుండి జన్నారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన గ్రామపంచాయతీ డైరెక్టర్ల శిక్షణ తరగతులలో గ్రామ అభివృద్ధికి అవసరమయ్యే సలహాలు సూచనలను అధికారులు బోధించగా పూర్తిగా అవగాహన కలిగిందని,వాటి ఆధారంగా గ్రామపంచాయతీలో గల వార్డులను ఎంతో అభివృద్ధి చేయవచ్చని రవీందర్ అన్నారు. ఈ శిక్షణ తరగతులలో తాము నేర్చుకున్న విధంగా తమకు మరి ఎంతో బాధ్యతలను అక్షరాల రూపంలో మా మెదడుకు హత్తుకునేలా నేర్పించిన అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. తాము నేర్చుకున్న ప్రతి పాఠం.గ్రామ అభివృద్ధికి తోడ్పాటుప్రతి అడుగులోనూ ఉంటుందనీ,.విధుల పట్ల అంకితభావం,ప్రజల పట్ల సేవా భావం ఎలా ఉండాలో అక్షర క్రమం తప్పకుండా నేర్పిన పంచాయతీ సెక్రెటరీ,ఎంపీడీవో ల కు, అలాగే తమ గ్రామ పంచాయతీలోని వార్డు లో గల ఓటర్లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. తమ జిపి లోని ప్రజలకుతమ సేవలను నమ్మి ఈ స్థాయిలో నిలబెట్టిన నా వార్డు కుటుంబ సభ్యులకు శిరస్సు వంచి.నమస్కరిస్తున్నా మనీ, ప్రజలనమ్మకాన్ని వమ్ము చేయకుండా.అభివృద్ధి పథంలో మన వార్డును,ముందుంచుతానని పేర్కొన్నారు.పదవి అనేది అధికారం కాదనీ,అది నాపై పెట్టిన బాధ్యతగా భావించి,నన్ను వార్డు సభ్యుడిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికీ పేరుపేరునా పెంద్రం రవీందర్ కృతజ్ఞతలు తెలియజేశారు.



# మౌలాలి ఆర్టీసీ కాలనీలో నత్తనడక బాక్స్ డ్రైన్ పనులు అధికారులు తక్షణం స్పందించాలి

## స్థానికుల తీవ్ర ఆక్రందన స్థానికుల మద్దతుతో బాక్స్ డ్రైన్ పనులను జరుగుతున్న చోటే ధర్నా నిర్వహించిన బి.ఆర్.ఎస్ నాయకులు





**మల్కాజిగిరి నేషనలిస్ట్ వాయిస్**

మౌలాలి డివిజన్‌లోని ఆర్టీసీ కాలనీ ప్రధాన రహదారిలో గత ఆరు నెలలుగా బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులు నత్త నడకన సాగుతున్నాయి. ఈ పనుల కారణంగా రోడ్డు పూర్తిగా మూసివేయబడటంతో స్థానికులు, ప్రత్యేకించి స్కూల్ విద్యార్థులు మరియు ఉద్యోగస్తులు తీవ్రమైన అసౌకర్యాలు ఎదుర్కొంటున్నారు. బస్సుల రాకపోకలు పూర్తిగా నిలిచిపోవటంతో ప్రతి రోజూ రాకపోకలు చేసేవారు ఇతర మార్గాలు వెతుక్కోవాల్సి వస్తోంది, దీంతో సమయం మరియు శ్రమ రెండూ వృథా అవుతున్నాయి.వాహనదారులు కూడా ఈ రోడ్డు బంద్ కారణంగా ప్రత్యామ్నాయ మార్గాల్లో ట్రాఫిక్ జామ్‌లు, ఆలస్యాలు ఎదుర్కొంటున్నారు. అదనంగా, ఈ ప్రధాన రహదారి మూసివేయడం వల్ల స్థానిక వ్యాపారస్తులు కూడా తీవ్ర నష్టాలు చవిచూస్తున్నారు కస్టమర్ల రాకపోకలు తగ్గడం, వ్యాపార కార్యకలాపాలు స్తంభించడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. ప్రస్తుతం రంజాన్ మాసం కాబట్టి ఇబ్బందులు మరింత తీవ్రమవుతున్నాయి. ఉపవాసాలు, సెహ్రీ-ఇఫ్తార్ సమయంలో మసీదులకు, బజార్లకు వెళ్లడం, కుటుంబ సభ్యులతో రాకపోకలు చేయడం వంటివి ఈ రోడ్డు మూసివేత వల్ల బాగా కష్టమవుతున్నాయి. రంజాన్ మధ్యలోనూ పనులు వేగంగా పూర్తి కాకపోవడం, తాత్కాలిక మార్గాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి జిహెచ్ఎంసి అధికారులు తక్షణమే స్పందించి పనులను వేగవంతం చేయాలి. తాత్కాలికంగా ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేసి, ప్రజల ఇబ్బందులను తొలగించాలి. ఇలాంటి ఆలస్యాలు నగర అభివృద్ధికి అడ్డంకిగా మారకుండా, ప్రత్యేకించి పవిత్ర రంజాన్ మాసంలో ప్రజల సౌకర్యాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. అధికారుల దృష్టికి ఈ విషయం తీసుకెళ్లి త్వరిత చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి -జడ్జి దుర్గం గణేశ్

**సుల్తానాబాద్, ఫిబ్రవరి-21 నేషనలిస్ట్ వాయిస్**

ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని గట్టేపల్లి గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందాలని, చట్టాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పలు గ్రామాలలో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో కుటుంబ తగాదాలు, ఆస్తి తగాదాలు కు సంబంధించి సుల్తానాబాద్ కోర్టులో న్యాయసేవాధికార సంస్థ ను సంప్రదించినట్లయితే తగు న్యాయ సహాయం అందిస్తామన్నారు. రాజీ మార్గంలో ఇరు వర్గాల కేసులను లోక్ అదాలత్ లలో పరిష్కరించు కోవచ్చని తెలిపారు.. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, న్యాయవాది కోడం అజయ్, సర్పంచ్ దేవేందర్, ఉప సర్పంచ్ గుర్రం రేణుక, గ్రామ కార్యదర్శి మీనా, వార్డు సభ్యులు లక్ష్మణ్, సంతోష్, రమేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు..




# సోషల్ మీడియాలో చూసి స్పందించి రూ.2,50,000/- ఎల్ ఓ సి మంజూరు చేయించిన ఆడే గజేందర్

## - ప్రజల కష్టాల్లో అండగా నిలబడటం నా బాధ్యత

## - ఆడే గజేందర్

**జన్నారం 21 ఫిబ్రవరి (నేషనలిస్ట్ వాయిస్)**

బజార్ హత్నూర్ మండల కేంద్రానికి చెందిన బుక సుమిత్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం ఇటీవల పత్రికల్లో వెలువడగా, అదే సమాచారాన్ని సోషల్ మీడియా ద్వారా గమనించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ వెంటనే స్పందించారు. బాధిత కుటుంబ సభ్యులతో స్వయంగా ఫోన్‌లో మాట్లాడి పరిస్థితి వివరాలు తెలుసుకున్నారు. తనవంతుగా ఆర్థిక సాయం అందించడంతో పాటు, అత్యవసర వైద్యం కోసం రూ. 2,50,000/- లెటర్ ఆఫ్ క్రెడిట్ ( ఎల్ ఓ సి ) మంజూరు చేయించి హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికు వెళ్లి బాధితుడికి అందించి, వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, యండి సద్దాం, మౌలానా తదితరులు పాల్గొన్నారు. ఆడే గజేందర్ స్పందనపై స్థానికులు అభినందనలు తెలిపారు.





# ఉచిత మగ్గం వర్క్ శిబిరన్ని సధ్వినియోగం చేసుకొండి

**దండేపల్లి పిబ్రవరి21(నేషనలిస్ట్ వాయిస్)**

మన మంచిర్యాల =ాజు× ఇనిస్టిట్యూట్ వారి ఆధ్వర్యంలో మన దండేపల్లిలో ఉచితంగా 30 రోజులు మధ్యాహ్న భోజనంతో సహా మగ్గం వర్క్ నేర్పించబడును.. శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత సెంట్రల్ గవర్నమెంట్ నుండీ సర్టిఫికెట్ ఇవ్వబడును. 10మెమో ఉండి 18సంవత్సరాల నుండి 45 సంవత్సరాల వరకు అర్హులు ..ఉదయం 9;30 గంటల నుండి 5;30గంటల వరకు క్లాసెస్ జరుగుతాయి . మెటీరియల్ తో సహా ఉచితంగా నేర్పించ బడును.... సోమవారం దండేపల్లి గ్రామ పంచాయతీలో అప్లికేషన్స్ తీసుకోవడంజరుగుతుంది. ఉదయం 10;30 గంటల నుండి స్టార్ట్అవుతుంది... 9247431319 10వ తరగతి మెమో ఆధార్ కార్డు రేషన్ కార్డ్



# జర్నలిస్టులకు అక్రిడేషన్లు కార్డు కల్పించాలి

**నేషనలిస్ట్ వాయిస్/ (మెదక్) ఫిబ్రవరి 21**

మెదక్ జిల్లా తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ ( టీ జె ఎ) అధ్యక్షుడు ఉమామహేశ్వర్ ఆధ్వర్యంలో టీ జె ఎ యూనియన్ లో ఉన్న సభ్యులందరికీ అక్రిడేషన్లు కల్పించాలని శనివారం మెదక్ కలెక్టర్ డి పి ఆర్ ఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా జనరల్ సెక్రెటరీ బైండ్ల రాజుకుమార్, మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడు అత్తిలి నాగరాజ్, సురేష్ నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.




# పాఠశాలకు చేయుత

**కృష్ణ నేషనలిస్ట్ వాయిస్‌న్యూస్**

మండలంలోని కున్సి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు భద్రాద్రి ఫౌండేషన్ రామకృష్ణ ఆధ్వర్యంలో తమ తల్లిదండ్రుల చేతుల మీదుగా రూ. 75 వేలు విరాళంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంతోషి కి అందించారు.దాతృత్వ గుణం కలిగిన రామకృష్ణ ను మెచ్చుకుంటూ విద్యార్థుల విద్యా కు ఉపయోగపడేందుకు విరాళం తోడ్పడుతుందన్నారు. ఆనంతరం భద్రాద్రి ఫౌండేషన్ దాత ,సభ్యులకు ,వారి తల్లిదండ్రులకు పాఠశాల బృందం కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంతోషి, ఉపాధ్యాయులు నరేందర్ ఖాసీం ఆలీనరసింహులు, సత్యనారాయణరెడ్డి, సౌమ్య, నాగేష్, రాధిక ,సుదర్శన్, గీత, హరిఫ్, అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# స్టార్ హీరోహీరోయిన్లకు మించిన క్రేజ్



ప్రస్తుతం తెలుగు బుల్లితెరపై దూసుకుపోతున్న సీరియల్ గుండె నిండా గుడిగంటలు. అత్యధిక టీఆర్పీ రేటింగ్ తో ఈ సీరియల్ రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఫ్యామిలీ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. సాధారణ మధ్య తరగతి కుటుంబ కథతో సాగుతున్న ఈ సీరియల్ ప్రతి ఒక్కరికి కనెక్ట్ అవుతుంది. అందుకే ఈ సీరియల్ కు రోజు రోజుకీ విపరీతమైన రెస్పాన్స్ వస్తుంది. ఇక ఇందులో ప్రధాన పాత్రలు బాలు, మీనా జోడికి సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉందంటే అతిశయోక్తి కాదు. ముఖ్యంగా మీనా గురించి చెప్పుకుంటే.. అందంతోపాటు పద్ధతిగా చీరకట్టులో కనిపిస్తూ అద్భుతమైన నటనతో కట్టిపడేస్తుంది. మీనా అసలు పేరు అమూల్య గౌడ. కన్నడ సినీరంగానికి చెందిన ఈ ముద్దుగుమ్మకు తెలుగులో ఫాలోయింగ్ ఎక్కువే. సీరియల్లో పద్ధతిగా కనిపించే అమూల్య.. సోషల్ మీడియాలో మాత్రం గ్లామరస్ ఫోటోలతో రచ్చ చేస్తుంది. నెట్టింట ఈ అమ్మడు చేసే అరాచకం గురించి చెప్పక్కర్లేదు. మైసూర్ కు చెందిన అమూల్య గౌడ.. దాదాపు పదేళ్ల క్రితం సినీప్రయాణం స్టార్ట్ చేసింది. కన్నడ సీరియల్ స్వాతి ముత్తుతో నటిగా తెరంగేట్రం చేసింది. ఆ తర్వాత కోమలి సీరియల్ ద్వారా ఫేమ్ సంపాదించుకుంది. కన్నడలో పలు సీరియల్స్ చేసిన ఈ అమ్మడు.. కార్తీక దీపం సీరియల్లో శౌర్య పాత్రతో తెలుగు అడియన్స్ ముందుకు వచ్చింది. ఇందులో రౌడీ బేబీగా మరింత పాపులర్ అయ్యింది.ఆ తర్వాత గుండె నిండా గుడిగంటలు సీరియల్లో మీనా పాత్రతో మరింత పాపులర్ అయ్యింది. ఈ సీరియల్ ఆమె కెరీర్ టర్నింగ్ పాయింట్ అయ్యింది. ప్రస్తుతం ఈ సీరియల్ విజయవంతంగా దూసుకుపోతుంది. ఇక ఇప్పుడు ఆమె సోషల్ మీడియాలో గ్లామర్ లుక్స్ తో హీటెక్కిస్తుంది. ఇదిలా ఉంటే.. అమూల్య గౌడ ఒక్క ఎపిసోడ్ కోసం రూ.30 నుంచి రూ.35 వేలు తీసుకుంటుందట. ఇప్పుడు ఈ విషయం తెలిసి అభిమానులు ఆశ్చర్యపోతున్నారు.

## కోటి రూపాయలు పారితోషికం అందుకుంటుంది





'ధమాకా' తర్వాత హీరోయిన్ గా శ్రీలీల ఖాతాలో ఒక్క హిట్టు కూడా పడలేదు. బాలకృష్ణ- అనిల్ రావిపూడి కాంబినేషన్లో వచ్చిన 'భగవంత్ కేసరి' హిట్ అయినా.. అందులో శ్రీలీల హీరోయిన్ కాదు. అయినప్పటికీ దాని సక్సెస్ క్రెడిట్ శ్రీలీల ఖాతాలో పడలేదు.'స్కంద' 'ఆదికేశవ' 'ఎక్స్ట్రా ఆర్డియనరీ మెన్' 'గుంటూరు కారం' 'రాబిన్ హుడ్' 'జూనియర్' 'మాస్ జాతర' 'పరాశక్తి' ఇలా అన్నీ డిజాస్టర్లే. వేరే హీరోయిన్ ట్రాక్ రికార్డు ఇలా ఉంటే.. ఈపాటికి దుకాణం సర్దేసేది. కానీ శ్రీలీల ఆ విషయంలో లక్కీ అనే చెప్పాలి. ఇన్ని డిజాస్టర్లు పడినప్పటికీ.. ఆమె డిమాండ్ ఏమీ తగ్గలేదు. ఇప్పటికీ ఆమె కోటి రూపాయలు పారితోషికం అందుకుంటుంది. ప్రస్తుతం ఆమె హిందీలో 2 సినిమాల్లో నటిస్తుంది.అవి రెండూ క్రేజీ ప్రాజెక్టులే. మరోవైపు తమిళంలో క్రేజీ ఆఫర్లు అందుకుంటుంది. ధనుష్ 50వ సినిమాలో సాయి పల్లవితో పాటు మరో హీరోయిన్ గా నటిస్తుంది. అలాగే అజిత్ హీరోగా అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాలో కూడా హీరోయిన్ గా నటిస్తుంది.మరోవైపు పవన్ కళ్యాణ్ కి జోడీగా 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాలో నటించింది. హరీష్ శంకర్ దర్శకత్వం వహించిన సినిమా అది. మార్చి 26న రిలీజ్ అవుతుంది. ఈ సినిమాకి సంబంధించి శ్రీలీల తన పాత్రకి డబ్బింగ్ చెప్పడం కూడా పూర్తయ్యింది. ఈ ఒక్క సినిమా హిట్ అయితే.. శ్రీలీల ఫ్లాప్స్ నుండి బయటపడినట్టే. దర్శకుడు హరీష్ శంకర్ కి కూడా ఫ్లాప్స్ లో ఉన్న హీరోయిన్స్ ని బయటపడేసిన ట్రాక్ రికార్డ్ ఉంది. సో శ్రీలీలకి గుడ్ టైమ్ స్టార్ట్ అయినట్టే...!

## రూమర్లపై కౌంటర్ ఇచ్చిన మీనా



తనపై వస్తున్న అనవసర రూమర్లకు ఈసారి గట్టిగానే కౌంటర్ ఇచ్చారు సీనియర్ హీరోయిన్ మీనా. చాలా కాలం పాటు దక్షిణ భారత సినీ పరిశ్రమలో అగ్ర కథానాయికగా వెలుగొందిన మీనా, తాజాగా సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న తప్పుడు కథనాలపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఎప్పుడూ వివాదాలకు దూరంగా ఉండే మీనా, ఈసారి మాత్రం తన సహనాన్ని పరీక్షిస్తున్నారని స్పష్టంగా చెప్పుకొచ్చారు. చైల్డ్ ఆర్టిస్ట్గా కెరీర్ ప్రారంభించి, ఆపై హీరోయిన్గా స్టార్ స్టేటస్ అందుకున్న మీనా. సీతారామయ్య గారి మనవరాలు, చంటి, అబ్బాయిగారు, అల్లరి అల్లుడు, ముత్తు వంటి చిత్రాలతో ప్రేక్షకుల మనసుల్లో శాశ్వత స్థానం సంపాదించారు. ఇప్పటికీ క్యారెక్టర్ రోల్స్, కీలక పాత్రలతో తన సెకండ్ ఇన్నింగ్స్ను విజయవంతంగా కొనసాగిస్తున్నారు.అయితే ఇటీవల మీనా రెండో పెళ్లి చేసుకోబోతున్నారంటూ వస్తున్న కథనాలు ఆమెను తీవ్రంగా కలచివేశాయట. వ్యక్తిగత జీవితంలో ఇప్పటికే పెద్ద విషాదాన్ని ఎదుర్కొన్న మీనా, మళ్లీ ఇలాంటి అసత్య ప్రచారాలు తనను మానసికంగా బాధిస్తున్నాయని తెలిపారు. "నిజం ఏంటో తెలుసుకోకుండా, మీ ఇష్టం వచ్చినట్లు కథలు అల్లడం ఎంతవరకు కరెక్ట్ ?" అంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఒక ఒంటరి మహిళనని, అంతేకాదు ఒక కుమార్తె తల్లినని గుర్తుచేశారు. ఈ వార్తలు తన కూతురు చూసినప్పుడు ఆమె మనసుపై ఎలాంటి ప్రభావం పడుతుందో ఆలోచించాలంటూ మీడియా, సోషల్ మీడియాను కోరారు.ఇలాంటి రూమర్లకు స్పందించి తన సమయం, ఆరోగ్యం, ఎనర్జీని వృథా చేసుకోవాలని తనకు లేదని, పాజిటివ్గా జీవించడమే తన లక్ష్యమని మీనా స్పష్టం చేశారు. "కర్మ అనేది ఉంటుంది అని అది ఎవరినీ వదిలిపెట్టదు" అనే ఆమె మాటలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. మొత్తానికి ఎప్పుడూ సైలెంట్గా ఉండే మీనా ఇలా ఫైర్ అవ్వటం చూసి అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. ఇకనైనా ఇలాంటి తప్పుడు ప్రచారాలు ఆగిపోవాలని ఆమె స్పష్టమైన హెచ్చరిక ఇచ్చినట్టే భావించాలి.




## పవర్‌ఫుల్ లాయర్‌గా తాప్సీ పన్ను

ఒకప్పుడు తన అందాలతో తెలుగు ప్రేక్షకులను అలరించారు ఉత్తరాది భామ తాప్సీ పన్ను. కానీ అందరు హీరోయిన్ల మాదిరిగానే ఆమెకు బాలీవుడ్పై మోజు పుట్టి అక్కడే సెటిలైపోయింది. ఒకటి రెండు హిట్లు తప్పించి హిందీ చిత్ర పరిశ్రమలో తాప్సీ కెరీర్లో పెద్దగా మెరుపులు లేవు. కానీ ఏదో కిందా మీదా పడుతూ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు తాప్సీ. దోబారా, తడ్కా, బ్లర్, ధక్ ధక్, డూంకీ, ఖేల్ ఖేల్ మై తదితర సినిమాలలో ఆమె నటించారు. తాజాగా తాప్సీ పన్ను లీడ్ రోల్లో నటించిన చిత్రం అస్సీ. మహిళలపై లైంగిక వేధింపులు, అత్యాచారాల బ్యాక్‌డ్రాప్‌లో యదార్థ ఘటనల తెరకెక్కిన లేడీ ఓరియెంటెడ్ మూవీ అస్సీ. కోర్ట్ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రంలో తాప్సీ పన్ను పవర్‌ఫుల్ లాయర్‌గా నటించారు. ఫిబ్రవరి 20వ తేదీన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకొచ్చింది. టీ సిరీస్ ఫిల్మ్స్, బెనారస్ మీడియా వర్క్స్ బ్యానర్‌పై భూషణ్ కుమార్, కృషన్ కుమార్, అనుభవ్ సిన్హాలు సంయుక్తంగా అస్సీ మూవీని నిర్మించగా.. అనుభవ్ సిన్హా దర్శకత్వం వహించారు. తాప్సీతో పాటు కని కుస్రుతి, రేవతి, మనోజ్ పహ్వా, కుముద్ మిశ్రా, మహమ్మద్ జీషన్ అయూబ్, సత్యజిత్ శర్మ, విపుల్ గుప్తా తదితరులు కీలకపాత్రలు పోషించారు. సీతా పహ్వా, సుప్రియ పాఠక్, నసీరుద్దీన్ షాలు గెస్ట్ రోల్‌లో అలరించారు. ఈవారం ముల్లిగన్ ఈ సినిమాకు సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరించగా.. అమర్జిత్ సింగ్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తించారు. రంజిత్ బరత్ సంగీత దర్శకత్వం వహించారు. నటీనటులు, సాంకేతిక నిపుణుల పారితోషం, ప్రొడక్షన్ కాస్ట్, ప్రమోషనల్ కార్యక్రమాలతో కలిపి అస్సీ మూవీకి 40 కోట్ల రూపాయల బడ్జెట్ అయ్యింది. టీజర్, ట్రైలర్ తదితర ప్రమోషనల్ కార్యక్రమాలతో అస్సీ మూవీకి ఓ మాదిరిగా థియేట్రికల్, నాన్ థియేట్రికల్ బిజినెస్ జరిగినట్లుగా వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా లాభాల్లోకి రావాలంటే బాక్సాఫీస్ వద్ద 80 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్స్ రాబట్టాల్సి ఉందని ట్రేడ్ పండితులు వాల్యూ నిర్దేశించారు.

## భార్యపై ప్రేమను చాటుకున్న నిక్ జోనస్ తన భార్య, గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా



సంస్కృతిని గౌరవిస్తూ ఆయన చేసిన ఈ పని ఇప్పుడు నెటిజన్ల మనసు గెలుచుకుంటోంది. పురుషులు కూడా ఇలా చేయవచ్చా? అని అందరూ ఆశ్చర్యపోయేలా చేసిన ఆ విశేషాలేంటో చూద్దాం.. ఆయన ఒక గ్లోబల్ మ్యూజిక్ ఐకాన్. ఆమె ప్రపంచం మెచ్చిన భారతీయ నటి. వీరిద్దరి జోడీ అంటేనే ఒక సెలబ్రేషన్. తాజాగా ఆ పాప్ సింగర్ తన భార్య నటిస్తున్న 'ద బ్లఫ్' సినిమాలోని 'బ్లడీ మేరీ' పాత్రకు గుర్తుగా ఒక కాక్టెయిల్ తయారు చేస్తున్న వీడియోను షేర్ చేశారు. అయితే, అందరి దృష్టి ఆ కాక్టెయిల్ మీద కంటే ఆయన మణికట్టుపై ఉన్న ఒక నల్లపూసల గొలుసు మీదకు వెళ్లింది. హిందూ సంప్రదాయంలో కేవలం మహిళలు మాత్రమే ధరించే మంగళసూత్రాన్ని ఆయన బ్రాస్‌లెట్ రూపంలో ధరించడం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఆ పాప్ స్టార్ మరెవరో కాదు.. నిక్ జోనస్. సాధారణంగా మంగళసూత్రం అంటే వివాహితలకు చిహ్నం. నల్లపూసలు, బంగారు సూత్రాలతో ఉండే ఈ పవిత్ర బంధం ఇప్పుడు ఫ్యాషన్ ప్రపంచంలో కొత్త పుంతలు తొక్కుతోంది. గతంలో సోనమ్ కపూర్ తన రాశి చక్రంతో కూడిన మంగళసూత్రాన్ని ఎంచుకోగా, ఆలియా భట్ తన హారంలో ఇన్ఫినిటీ గుర్తును చేర్చుకుంది. రాధికా మర్చంట్ సైతం తన మంగళసూత్రాన్ని బ్రాస్‌లెట్‌గా ధరించి ఆశ్చర్యపరిచింది. అయితే, ఇప్పుడు నిక్ జోనస్ దానిని ధరించడం ద్వారా ఒక సరికొత్త చర్చకు తెరలేపారు.పెళ్లయిన వస్తువులను, గుర్తులను కేవలం మహిళలు మాత్రమే ధరించాలా? అనే చర్చ ఎప్పటి నుంచో ఉంది. చాలామంది పురుషులు పెళ్లి ఉంగరాలను కూడా పెట్టుకోవడానికి ఇష్టపడని ఈ రోజుల్లో, నిక్ జోనస్ తన భార్య దేశపు సంప్రదాయాన్ని తన మణికట్టుపై ధరించడం విశేషం. ఇది కేవలం స్టైల్ కోసం చేసిన ప్రయత్నం కాదు, తన భార్య నమ్మకాల పట్ల ఆయనకు ఉన్న గౌరవానికి, ప్రేమకు నిదర్శనం. భార్యాభర్తలు ఇద్దరూ సమానమే అనే భావనను ఆయన ఈ చిన్న చర్య ద్వారా చాటిచెప్పారు. నిక్ జోనస్ ప్రభావంతో ఇప్పుడు పురుషుల మంగళసూత్ర బ్రాస్‌లెట్లకు విపరీతమైన డిమాండ్ పెరుగుతోందని ప్రముఖ జ్యువెలరీ డిజైనర్లు చెబుతున్నారు. చాలామంది పురుషులు ఇప్పుడు తమ సంబంధాల్లో సమానత్వాన్ని కోరుకుంటున్నారని, అందుకే ఇలాంటి ఆభరణాల పట్ల ఆసక్తి చూపిస్తున్నారని 'డిఐ డిజైన్స్' ఫౌండర్ దిశా షా పేర్కొన్నారు. త్వరలోనే పురుషుల కోసం ప్రత్యేకంగా మంగళసూత్ర కలెక్షన్‌ను లాంచ్ చేయడానికి సిద్ధమవుతున్నట్లు ఆమె వెల్లడించారు. లోకమంతా టెక్నాలజీ, ఆధునికత వైపు పరుగులు తీస్తున్నా.. తమ మూలాలను, ఎదుటివారి సంస్కృతిని గౌరవించడమే నిజమైన ప్రేమ అని నిక్ జోనస్ నిరూపించారు. కేవలం సినిమా ప్రమోషన్ కోసం కాకుండా, మనసు నిండా ఉన్న ప్రేమతో ఆయన చేసిన ఈ పనికి నెటిజన్లు ఫిదా అవుతున్నారు.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656